# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 311, | పేజీలు -12 | సోమవారం - 15 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







## రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

వాయవ్య కాంగోలో రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు

మొదటి ప్రమాదంలో నదిలో పడవకు నిప్పు, 107 మంది మృతి

రెండో ప్రమాదంలో 86 మంది విద్యార్థుల జలసమాధి

అధిక బరువు, రాత్రి ప్రయాణాలే కారణాలని ప్రాథమిక అంచనా మిగతా 2లో



## అది చిన్న విషయం కాదు.. ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి

భారత్‌పై 50 శాతం సుంకం.. సంబంధాలు దెబ్బతిన్నాయన్న ట్రంప్

రష్యా నుంచి ఆయిల్ కొనడమే టారిఫ్‌లకు కారణమని వెల్లడి

ఇది అంత తేలికైన నిర్ణయం కాదని వ్యాఖ్య



రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నందుకు తాము విధించిన 50 శాతం దిగుమతి సుంకం (టారిఫ్), ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసిందని మిగతా 2లో

## 'మేం పార్టీ మారలేదని నోటీసుకు సమాధానం ఇవ్వడమేంటి?'



❇పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశానికి సంబంధించి స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే కోర్టుకు పోతామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి హెచ్చరించారు.

❇పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం అనేది ఎలా ఉంటుందో తమకు తెలుసన్నారు.

మిగతా 2లో

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది.

తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ అంటుంటే, వారు తమ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ అంటోంది.

దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి స్పందించారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడిందని కేటీఆర్ విమర్శించారు

పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారని, ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటని ప్రశ్నించారు.

ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు కేటీఆర్.

ఇక తాము కాంగ్రెస్‌లో చేరలేదని ఎవరిపై అయితే ఆరోపణలు వచ్చాయో ఆ ఎమ్మెల్యేలు అంటున్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ను కలిశామని అంటున్నారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ మిగతా 2లో

తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం

# సకల జనుల సమ్మె

వీళ్లను గుర్తు పట్టగలరా..? ఇది ఎమ్మెల్యే చోరీ కాదా..?

కక్ష రాజకీయాల్లో తెలంగాణ తీరు వేరు!

ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారు? కేటీఆర్

నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి 'పేరుపేరునా ధన్యవాదాలు.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.




## 'ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు'



- 'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని', రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు.
- ఘట్కేసర్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు. మిగతా 2లో

## అమరావతిపై వైసీపీ కొత్త నాటకం



⌘జగన్ మూడు ముక్కలాటను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారన్న అనగాని

⌘రాజధాని వద్దంటూనే కొత్త కబుర్లు చెబుతున్నారని విమర్శ

⌘అమరావతి రైతులపై పెట్టిన కేసులను ఎవరూ మర్చిపోలేదని వ్యాఖ్య

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో వైసీపీ నేతలు మరోసారి కొత్త నాటకాలకు తెరలేపు తున్నారని మిగతా 2లో

మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణకు జనసేనాని ఆదేశం

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు

సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు.

ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు.

ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచించారు.

ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు.

పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి

# ఉచ్చులో పడవద్దు

జనసైనికులు ఆవేశాలకు లోనై ఘర్షణకు తావీయవద్దు

ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారు

సోషల్ మీడియా, యూట్యూబ్ చానెళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రెచ్చగొట్టే వారిపై చట్టపరంగానే చర్యలు తీసుకోవాలి

ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు.



రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు .సామాజిక మాధ్యమాలు, మిగతా 2లో

## కులాల మధ్య చిచ్చు పెడుతున్న కూటమి సర్కార్

కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతరాలను సృష్టించి లబ్ధి పొందాలని కుటిల యత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల యత్నాన్ని ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతరాలను సృష్టించి లబ్ధి పొందాలని కుటిల యత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల యత్నాన్ని ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కులధృవీకరణ పత్రాల జారీలో తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గం ఆందోళన చెందే విధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు .శెట్టిబలిజ మిగతా 2లో

## సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీతో బీఆర్ఎస్ కాళ్ల బేరం




⌘కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీ కాళ్లకు మడుగులు ఒత్తుతూ బీఆర్ఎస్ ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

⌘ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో కేటీఆర్ తన స్థాయి మరిచి రాహుల్ గాంధీపై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మిగతా 2లో

## వంగలపూడి అనిత యాంకరా..హోం మంత్రా?

ప్రజలు ఓట్లేసింది షూటింగ్స్ చేసుకోవడానికా..

వైసీపీ హయాంలో 7 మెడికల్ కాలేజీలు పూర్తి చేశామన్న రోజా

మెడికల్ కాలేజీలు చూపిస్తా.. వస్తావా? అంటూ అనితకు సవాల్

చంద్రబాబుపై కూడా ఘాటు వ్యాఖ్యలు



వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఫైర్ అయ్యారు. ఇవాళ నగరి లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం.

దుష్ప్రచారం ఆపండి

మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై దుష్ప్రచారం ఆపాలని డిమాండ్

17 కాలేజీల పేరుతో వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెప్తోందని ఆరోపణ

రూ. 8,480 కోట్ల ప్రతిపాదనలకు, చెల్లించింది రూ. 1,451 కోట్లేనని వెల్లడి



రాష్ట్రంలో నిర్మాణమవుతోన్న మెడికల్ కాలేజీల పై దుష్ప్రచారం ఆపాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కి వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ సూచించారు. ఈ మేరకు లేఖ రాశారు. మిగతా 2లో

## రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

మధ్య ఆఫ్రికా దేశమైన కాంగోలో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘోర పడవ ప్రమాదాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలో జరిగిన ఈ దుర్ఘటనల్లో విద్యార్థులు సహా కనీసం 193 మంది ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదాలు వాయవ్య కాంగోలోని ఈక్వెటార్ ప్రావిన్స్‌లో చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. సాయంత్రం లుకోలెలా ప్రాంతంలోని కాంగో నదిలో దాదాపు 500 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో పడవ అదుపుతప్పి నదిలో బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 107 మంది మరణించగా, సుమారు 209 మందిని సురక్షితంగా కాపాడినట్లు మానవతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఈ సంఘటనకు ఒక రోజు ముందు, బుధవారం బసంకుసు ప్రాంతంలో మరో మోటరైజ్డ్ బోటు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మరణించిన 86 మందిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని ప్రభుత్వ మీడియా నివేదించింది. ఈ ప్రమాదంలోనూ పలువురు గల్లంతైనట్లు తెలిసింది. సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఈ రెండు ప్రమాదాలు జరిగాయి.అధిక బరువు, రాత్రి వేళల్లో ప్రయాణించడం వంటి కారణాల వల్లే బుధవారం నాటి ప్రమాదం జరిగిందని ప్రభుత్వ మీడియా పేర్కొంది. అయితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మృతుల సంఖ్య బయటకు చెప్పిన దానికంటే ఎక్కువే ఉంటుందని స్థానిక పౌర సమాజ సంస్థ ఆరోపించింది. కాంగోలో రోడ్డు మార్గాలు సరిగా లేకపోవడంతో ప్రజలు చౌకగా ఉండే పడవ ప్రయాణాలపైనే ఆధారపడుతున్నారు. అయితే, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, లైఫ్ జాకెట్లు వంటి భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల తరచూ ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

## అది చిన్న విషయం కాదు.. ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఇది ఇరు దేశాల మధ్య విభేదాలకు కారణమైందని ఆయన తొలిసారి బహిరంగంగా వ్యాఖ్యానించారు. శుక్రవారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."రష్యాకు భారత్ అతిపెద్ద వినియోగదారు. వారు రష్యా నుంచి చమురు కొంటున్నందుకే నేను 50 శాతం టారిఫ్ విధించాను. ఇది అంత తేలికైన నిర్ణయం కాదు. ఈ నిర్ణయం చాలా పెద్దది. ఇది భారత్‌తో విభేదాలకు దారితీసింది" అని 'ఫాక్స్ %e% (ఫ్రెండ్స్)' కార్యక్రమంలో ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించగా, వాటిని పక్కనపెట్టి భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించడంతో అమెరికా ఈ కఠిన చర్యలు తీసుకుంది.వాస్తవానికి, వాషింగ్టన్ మొదట భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఆ తర్వాత, ఢిల్లీ తన కొనుగోళ్లను మరింత పెంచడంతో ఆగస్టు 27 నుంచి ఆ సుంకాలను 50 శాతానికి రెట్టింపు చేసింది. ఈ చర్యతో భారత్‌లో అమెరికా వ్యతిరేక సెంటిమెంట్ పెరిగింది.

## అమరావతిపై వైసీపీ కొత్త నాటకం

రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో రాజధానిపై 'మూడు ముక్కలాట' ఆడిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని ఆయన గుర్తుచేశారు. అయినా వైసీపీ నేతలు తమ వైఖరి మార్చుకోకుండా ప్రజలను గందరగోళపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఒకవైపు అమరావతి రాజధానిగా వద్దని చెబుతూనే, మరోవైపు గుంటూరు, విజయవాడ మధ్య రాజధాని నిర్మిస్తామని వైసీపీ నేతలు విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని అనగాని దుయ్యబట్టారు. ఈ అంశంలో జగన్ వైఖరి 'గోడ మీద పిల్లి' చందంగా ఉందని, ప్రజలు ఈ విషయాన్ని నిశితంగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత ఐదేళ్ల పాలనలో అమరావతి రైతులు, మహిళలపై జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, వారిని పెట్టిన ఇబ్బందులను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మంత్రి అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వేధించిన తీరును ఎవరూ క్షమించరని తెలిపారు. అమరావతిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, రాష్ట్రాభివృద్ధిని కుంటుపరిచిన జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లోనూ ఆయనకు ఓటమి తప్పదని అనగాని సత్యప్రసాద్ జోస్యం చెప్పారు.

## సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీతో బీఆర్ఎస్ కాళ్ల బేరం

కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీ కాళ్లకు మడుగులు ఒత్తుతూ బీఆర్‌ఎస్ ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో కేటీఆర్ తన స్థాయి మరిచి రాహుల్ గాంధీపై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ మీ స్థాయి ఏంది? మీ కుటుంబ స్థాయి ఏంది అని ప్రశ్నించారు. రాష్ట్ర సంపదనంతా కొల్లగొట్టిన మీ కుటుంబం ఎక్కడా? దేశం కోసం సర్వ సంపదను త్యాగం చేసిన గాంధీ కుటుంబం ఎక్కడా అని నిలదీశారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ ఎందుకు ఓటు వేయలేదని ప్రశ్నించారు. నిఖార్సైన తెలంగాణవాది జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉంటే సిగ్గులేకుండా ఎన్నికకే దూరం ఉన్నారంటే బీజేపీతో లోపాయికారి ఒప్పదం ఏ మేరకు ఉందో అర్థమవుతోందన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఇప్పటికే కవిత చెప్పారని ముందు కవిత మాటలపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు.మోడీతో కాళ్ల బేరం కుదుర్చుకున్న కేటీఆర్ ఆయన దృష్టిలో పడేందుకే రాహుల్ గాంధీని విమర్శిస్తూ తపన ప్రజలకు అర్థం అవుతోందన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో మానసికంగా విలీనం అయ్యారు కాబట్టే రాహుల్ పై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాల్సిన బాధ్యత మీది నాది కాదని ఇది స్పీకర్ కు, ఎమ్మెల్యేలకు మధ్య జరుగుతున్న వ్యవహారం అన్నారు.

## 'మేం పార్టీ మారలేదని నోటీసుకు సమాధానం ఇవ్వడమేంటి?'

సూర్యాపేట జిల్లా: పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశానికి సంబంధించి స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే కోర్టుకు పోతామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం అనేది ఎలా ఉంటుందో తమకు తెలుసన్నారు. ఒకవేళ ఆ నిర్ణయం సరిగా లేకపోతే దానికి సంబంధించిన అంశాన్ని కోర్టులోనే తేల్చుకుంటామన్నారు. కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని, ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరు హాస్యాస్పదంగా ఉంది. మేం పార్టీ మారలేదని నోటీసుకు సమాధానం ఇవ్వడమేంటి?, పార్టీ మారకపోతే సీఎం రేవంత్ వద్దకు తాజాగా ఎందుకు వెళ్లినట్లు? అని ప్రశ్నించారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బీఆర్?ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇదే అంశంపై తెలంగాణ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. వారి వద్ద నుంచి వివరణ తీసుకున్నారు. స్పీకర్ పంపిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు.. యూ టర్న్ తీసుకున్నారు. తాము కాంగ్రెస్‌లో చేరలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పష్టం చేశారు.

## 'ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు'

'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని', రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు.ఘట్కేసర్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కోసం రైతులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రైతులు దీక్షలు చేయకుండా పోలీసులతో మైకులు తీయించడం, టెంట్లు కూల్చివేయడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసులు ప్రజల కోసం పని చేయాలని నాయకులకు బానిసల్లా ఉండొద్దని హితవు పలికారు.పత్రికలు, టీవీ ఛానళ్లు రైతు సమస్యలను చూపించకపోయినప్పటికీ సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రైతుకు చేరేలా చేసి రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్, ఘట్కేసర్, మూడుచింతలపల్లి రైతులకు ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 24/7 రైతులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రైతులు చేసే ఉద్యమాన్ని తొక్కేయాలని చూస్తే రాబోయే కాలంలో రైతులు కర్రు కాల్చి వాతలు పెడతారని అన్నారు. రైతు రుణమాఫీ నిధులు దాదాపు రూ. 9 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు.ఘట్కేసర్ రైతులకు అన్ని పార్టీల నుంచి మద్దతు రావడం మంచి పరిణామం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళలు రాణించాలి

మహిళలు విద్యావంతులై, స్వావలంబన సాధించినప్పుడే భారత్ సమ్మిళిత, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. మహిళా నేతృత్వంలో సాగే అభివృద్ధే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి బలమైన పునాది అని ఆయన అన్నారు. తిరుపతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పార్లమెంటు, రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సును ఆయన ఆదివారం ప్రారంభించారు.'వికసిత్ భారత్ కోసం మహిళా నేతృత్వంలో అభివృద్ధి' అనే ప్రధాన అంశంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతోంది. మహిళల అవసరాలకు తగిన బడ్జెట్ రూపకల్పన, ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా మహిళలను శక్తివంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సుకు 20కి పైగా రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రతినిధులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ, దేశ ప్రగతిలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం అనేవి సాధారణ అంశాలు కాదని, అవే దేశానికి పునాదులని నొక్కిచెప్పారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి స్థాయిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. చట్టాలు, విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర పెరిగినప్పుడే వారు చారిత్రకంగా ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించగలరని తెలిపారు.

# పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి ఉచ్చులో పడవద్దు

యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచించారు.ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు. ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకుని నాయకులు బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలని పార్టీ నాయకులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని స్పష్టం చేశామన్నారు. విశ్లేషకులు, సోషల్ మీడియా ముసుగులో రెచ్చగొట్టే వారితో పాటు, వారి వెనుక ఉండి వ్యవస్థీకృతంగా కుట్రలు చేసే వారిపై కూడా భారత న్యాయ సంహిత ప్రకారం ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించాలని జనసేన, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. దుష్ప్రచారాలను ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగానే తిప్పికొడదామని పవన్ కల్యాణ్ అన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఈమేరకు జనసైనికులకు పలు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు."ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ముసుగులో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నాం. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయవద్దు. అలా ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయి.

సమస్య జటిలం చేయొద్దు..

ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనలు ఇందుకు ఉదాహరణ. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడాడు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి, ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను పసిగట్టాలి. దానిపై చట్ట ప్రకారం కేసులుపెట్టి ముందుకు వెళ్లాలి. తొందరపడి మరో మార్గంలో వెళ్లి ఘర్షణపడటం ద్వారా సమస్య జటిలం అవుతుంది. ప్రజల మధ్య సామరస్య వాతావరణం చెడగొట్టి రెచ్చగొట్టే నాయకులు బయటకు వస్తారు.

మచిలీపట్నం వివాదంపై పార్టీలో అంతర్గత విచారణకు ఆదేశం

కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలి. ఈ దిశగా ముందుకు వెళ్లాలని జనసేన నాయకులు, శ్రేణులతోపాటు కూటమి నాయకులకు సూచిస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారిని, అభ్యంతరకర రీతిలో మాట్లాడేవారిని చట్టం ముందు నిలపాలి. వీరి వెనక ఉండి వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసేవారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలి. మచిలీపట్నం వివాదంపై పార్టీలో అంతర్గత విచారణ చేయాలని నాయకులకి ఆదేశాలు ఇచ్చాను. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూచించా. కుట్రలు చేసేవారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

# తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె

అంటుంటే, వారు తమ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ అంటోంది. అయితే దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడిందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారని, ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటని ప్రశ్నించారు. ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు కేటీఆర్.ఇక తాము కాంగ్రెస్‌లో చేరలేదని ఎవరిపై అయితే ఆరోపణలు వచ్చాయో ఆ ఎమ్మెల్యేలు అంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ను కలిశామని అంటున్నారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇదే అంశంపై తెలంగాణ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. వారి వద్ద నుంచి వివరణ తీసుకున్నారు. స్పీకర్ పంపిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు.. యూ టర్న్ తీసుకున్నారు. తాము కాంగ్రెస్‌లో చేరలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పష్టం చేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పందించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ని ఉద్దేశించి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరినప్పటి ఫొటోలను షేర్ చేసి ప్రశ్నించారు. 'ప్రియమైన రాహుల్‌గాంధీ, ఫొటోల్లోని కాంగ్రెస్ కండువాలను గుర్తు పట్టగలరా? ఢిల్లీలో మీతో కలిసిన ఈ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మీరు గుర్తించగలరా? ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్‌పై గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరిన ఈ ఎమ్మెల్యేలు అందరూ తాము పార్టీ మారలేదని, ఇది కాంగ్రెస్ కండువా కాదని చెబుతున్నారు.ఇది మీరు అంగీకరిస్తున్నారా? ఇది ఎమ్మెల్యే ల చోరీ కాదా? ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేంటి..? అంటూ కేటీఆర్ రాహుల్ గాంధీని నిలదీశారు. కాగా, ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు కంటే.. ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని ట్విట్టర్‌లో రాహుల్‌కు కేటీఆర్ ట్యాగ్ చేశారు.తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోద్ధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.'తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ గారి పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణలో ఈ-ఫార్ములా కేసు ఆసక్తికరంగా మారుతోంది. ఈ-ఫార్ములా రేసు సంస్థకు రూ.44 కోట్లు విడుదలకు బాధ్యుడిని తానేనని, అందులో తప్పేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కుండబద్దలు కొట్టడం ఒక రకంగా ధైర్యమైన పనే అని చెప్పాలి. అయితే ఈ ఉదంతంలో క్విడ్ ప్రో కో జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ చెప్పిన తీరు చూస్తే ఊహాజనిత అంశాలపై ఆధారాపడే ఆ నిర్ణయానికి వచ్చారా? అనిపించకమానదు. ఈ వ్యవహారంలో అసలు తప్పు జరిగిందా లేక కేటీఆర్‌పై పనికట్టుకుని కేసు పెట్టారా? అన్నది పరిశీలించాల్సిన విషయం. కాంగ్రెస్‌కు మద్దతిచ్చే ఒక పత్రిక ఫార్ములా ఈ రేస్ స్కామ్‌లో రూ.600 కోట్ల క్విడ్ ప్రోకో అన్న శీర్షిక పెట్టింది.

# వంగలపూడి అనిత యాంకరా..హోం మంత్రా?

ప్రజలు పవన్ కళ్యాణ్‌కు ఓట్లేసింది సినిమా షూటింగ్స్ చేసుకోవడానికా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్పెషల్ ఫ్లైట్లలో చక్కర్లు కొట్టడానికి జనం ఆయనకు అధికారం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో అన్నదాతలు యూరియా అందక అష్టకష్టాలు పడుతున్నారని ఫైర్ అయ్యారు. కనీసం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వామని ఉన్నప్పుడు పవన్.. ప్రజా సమస్యలపై సీఎం చంద్రబాబు ను నియదీయాల్సిందేనని అన్నారు. కానీ, చంద్రబాబు కొనిచ్చిన హెలికాప్టర్‌లో పవన్ షికార్లు కొడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తుంటే కనీసం పవన్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కానీ, ప్రజలంతా ఇప్పుడు పవన్‌కు ఎందుకు ఓట్లు వేశాంరా బాబు.. అంటూ బాధపడుతున్నారని ఆర్కే రోజా కామెంట్ చేశారు.అనిత వంగలపూడి యాంకరా.. హోం మంత్రా అని మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా సెటైర్లు వేశారు.ఆమె నగరిలో మీడయాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను పూర్తి చేయడం కూటమి ప్రభుత్వానికి చేతకాడం లేదని మండిపడ్డారు. రాష్టంలో నిర్మించ తలపెట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 7 మెడికల్ కాలేజీలను జగన్ పూర్తి చేశారని గుర్తు చేశారు. అందులో 5 ఐదు మెడికల్ కాలేజీలు వైసీపీ హయాంలోనే ప్రారంభించగా.. ఇప్పటికే క్లాసులు కూడా మొదలయ్యాయని పేర్కొన్నారు. మిగతా కాలేజీల నిర్మాణాలను కక్షపూరితంగా నిర్వీర్యం చేస్తూ నిధులు కేటాయించడం లేదని మండిపడ్డారు.వారానికి ఒకసారి హైదరాబాద్ ూ×+ కి వెళ్లి ఎవరు మందులు వేసుకుంటారో అందరికీ తెలుసని అన్నారు. కళ్లార్పకుండా అబద్దాలు ఎలా ఆడాలో చంద్రబాబు మందు కనిపెట్టి టీడీపీ నేతలందరికీ ఇచ్చాడంటూ కామెంట్ చేశారు. అసలు అనిత వంగపూడి యాంకరా.. హోం మంత్రా అని సైటర్లు వేశారు, రాజమండ్రి, విజయనగరం, మచిలీపట్నం, నంద్యాల, పాడేరు మెడికల్ కాలేజీలను పరిశీలించడానికి వస్తావా హోం మంత్రి..! మెడికల్ కాలేజీలు ఎలా ఉంటాయో, విద్యార్థులు ఎలా ఉంటారో చూపిస్తా అంటూ ఆర్కే రోజా సవాలు విసిరారు.హోం మంత్రి వంగలపూడి అనిత యాంకరా? లేక హోం మంత్రా? అంటూ మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల నిర్మాణాల విషయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈరోజు నగరిలో మీడియాతో మాట్లాడిన ఆమె, హోం మంత్రి అనితకు బహిరంగ సవాల్ విసిరారు.వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే, వాటిలో 7 కాలేజీలను జగన్ పూర్తి చేశారని రోజా అన్నారు. వీటిలో ఐదు కాలేజీలలో ఇప్పటికే తరగతులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే, మిగిలిన కాలేజీల పనులను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తూ నిధులు కేటాయించడంలేదని ఆమె మండిపడ్డారు."రాజమండ్రి, విజయనగరం, మచిలీపట్నం, నంద్యాల, పాడేరు మెడికల్ కాలేజీలను పరిశీలించడానికి మీరు వస్తారా హోం మంత్రి? ఆ కాలేజీలు ఎలా ఉన్నాయో, విద్యార్థులు ఎలా చదువుకుంటున్నారో నేనే స్వయంగా చూపిస్తాను" అంటూ రోజా సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వారానికి ఒకసారి హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రికి ఎవరు వెళతారో అందరికీ తెలుసు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే మందును చంద్రబాబు కనిపెట్టి, టీడీపీ నేతలందరికీ ఇచ్చారు" అని ఆమె ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పూర్తి చేయడంలో విఫలమైందని ఆమె విమర్శించారు.అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత పీఎం ఆ రాష్ట్రానికి వెళ్లారు.ఈ సందర్భంగా శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. "మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను.

# "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం

రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని తమరు చెబుతున్న మాటలు అబద్ధమని లేఖలో పేర్కొన్నారు. రూ.8,480 కోట్లతో మెడికల్ కాలేజీలు ప్రతిపాదించి రూ.1,451 కోట్లకే బిల్లులు చెల్లించారని తెలిపారు. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు.జగన్‌లా తాము విఫలం కాకూడదనే పీపీపీని ఎంచుకున్నామని చెప్పారు. పీపీపీ, ప్రైవేటీకరణకు తేడా ఉందని తెలిపారు. తన లేఖపై స్పందించాలని జగన్‌ను మంత్రి సత్యకుమార్ కోరారు.ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన ఈరోజు ఒక లేఖ రాశారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తక్షణమే ఆపాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు.పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను పునరావృతం చేయకూడదన్న ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఎంచుకుందని తెలిపారు. "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకాలి" అని వ్యాఖ్యానించారు.గత వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని సత్యకుమార్ ఆరోపించారు. రూ. 8,480 కోట్ల అంచనాలతో 17 కాలేజీలను ప్రతిపాదించినా, కేవలం రూ. 1,451 కోట్ల విలువైన బిల్లులు మాత్రమే చెల్లించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, వైసీపీ హయాంలో నిర్మించిన కాలేజీల్లో కనీసం అడ్మిషన్లు కూడా సాధించలేకపోయారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఈ అంశంపై తాను ఇచ్చిన వివరణకు జగన్ స్పందించాలని ఆయన సవాల్ విసిరారు. విమర్శలు గుప్పిస్తున్నాయి.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ రోజు మణిపూర్ లో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.అయితే మణిపూర్ అలర్లు చెలరేగిన సమయంలో ప్రతిపక్షాలు అనేక సార్లు.. అక్కడ ప్రధాని మోడీ పర్యటించాలని డిమాండ్ చేశారు. కానీ అల్లర్లు జరిగిన 2 సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ మణిపూర్ పర్యటనకు వెళ్లేందుకు షెడ్యూల్ వచ్చింది.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న కూటమి సర్కార్

సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రం మంజారు చేసే సమయంలో ముందుగా గౌడ అని చూపించి ఆ తర్వాత బ్రాకెట్‌లో శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత, సిగిడి అని నమోదు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసారు. పైగా ఈ నిర్ణయం వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకున్నదేనన్న మంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. గతంలో మెమో జారీ చేసిన తర్వాత అభ్యంతరాలు వ్యక్తం అయితే దాన్ని రద్దు చేస్తూ జీవో నెంబరు 25 విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెమోకు జీవోకు తేడా తెలియకుండా మంత్రి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

జీవో జారీ చేసిందే చంద్రబాబు ప్రభుత్వం

ప్రభుత్వం శెట్టిబలిజ సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రం మంజారు చేసే సమయంలో ముందుగా గౌడ అని చూపించి ఆతర్వాత బ్రాకెట్ లో శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత, సిగిడి అని నమోదు చేస్తుంది. దీనిపై శెట్టిబలిజ సామాజికవర్గంలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. దీనిపై కొందరు మంత్రులు మాట్లాడుతూ... ఇది సాంకేతికపరమైన ఇబ్బంది, త్వరలోనే దీన్ని పరిష్కరిస్తామన్నారు. కొద్ది రోజుల తర్వాత సాంఘిక సంక్షేమశాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు కొత్తగా.. వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనికి సంబంధించిన జీవో జారీ చేసింది, దాన్ని ఆధారంగా చేసుకుని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ విధంగా కులధృవీకరణ పత్రాలు జారీ చేసిందని చెబుతున్నారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం.తమకు నష్టం జరుగుతుందని, తమ ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలుగుతుందని ఆందోళన చెందుతున్న వారందరికీ... నేను చాలా స్పష్టంగా ఒక విషయం చెప్పదల్చుకున్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా 19-06-1997లో జీవో నెంబరు 16 విడుదల అయింది. వాస్తవానికి 15-05-1995లో సామాజిక స్పృహ కలిగిన నాయకుడు, అందరూ సర్ధార్ అని పిలిచే గౌతు లచ్చన్న గారు ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదన ప్రకారం కల్లుగీత వృత్తి మీద ఆధారపడి ఉన్నకులాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఆలోచన చేసి ఈ జీవో నెంబరు 16ను ప్రతిపాదించారు.ఆ సమయంలో తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ప్రభాకర్ రావు వంటి పెద్దలు కూడా సమ్మతి తెలిపారు. అనంతరం విడుదలైన జీవో ప్రకారం అంతా గౌడగా ఉండాలన్న ప్రతిపాదన చేశారు. దీనిపై కొంతమంది శెట్టిబలిజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఇది తమ అస్తిత్వానికి భంగం కలిగించేదిగా ఉందని.. ఎప్పటిలానే శెట్టిబలిజలుగానే తమ నామకరణం ఉండాలని ప్రతిపాదించారు. ఇదే విషయంపై కోర్టులకు కూడా వెళ్లారు. దీంతో కులాల ఆత్మాభిమానానికి సంబంధించిన విషయం కాబట్టి.. ప్రభుత్వాలు దీనిపై పునరాలోచన చేశాయి. ఈ జీవోను జారీ చేసింది చంద్రబాబేఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ ఈ జీవో అమలు కాలేదు.

# మాన్య శ్రీ కాన్షీరామ్ రాజకీయ నినాదమే తెలంగాణ లో బలపడాలి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి బహుజన్ సమాజ్ పార్టీలో నాడు కార్పొరేటర్ గా డిప్యూటీ మేయర్ గా గెలిచి నేడు బహుజన్ సమాజ్ పార్టీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్రాం శేఖర్ ని ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు తెలంగాణలో మాన్యశ్రీ కాన్షీరామ్ ఆలోచన విధానం ముందడుగు వేయాలని, అణగారిన కులాలకు ఈ సమాజానికి విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ) రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ , బీఎస్పీ నాయకులు ఏర్పుల అర్జున్ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# వీరుల త్యాగాలు స్మరించుకుందాం. చరిత్రను వక్రీకరించే వారికి తగిన బుద్ధి చెబుదాం

## 17న వారోత్సవాల ముగింపు సభ, బృందాకరత్ రాక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ( లోకల్ గైడ్). నాటి వీర తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంలో అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు.ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 16వ వార్డు బాధే గూడెంలో సాయుధ పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం జరిగిన సభలో హాశం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో నాలుగు లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని, 4 వేల గ్రామాలు గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని అన్నారు. తెలుగు భాష ను అవమానిస్తూ నైజాం ప్రభువు ఉర్దూ భాషను అధికారిక భాషగా చేసిన సందర్భంలో ఆంధ్ర మహాసభ నిర్వహించి అవమానాలు కాదు గౌరవంగా బతకాలని ప్రారంభమైన పోరాటం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమం ఊపొందుకొని ఆర్థికంగా బలోపేతం కావాలంటే ప్రజల చేతిలో భూమి ఉండాలని కమ్యూనిస్టులు భూ పంపకం చేపట్టారని అన్నారు. దొడ్డి కొమరయ్య బలిదానంతో సాయుద పోరాటంగా రూపాంతరం చెంది ప్రజలకు అనేక విజయాలు సాధించి పెట్టిందని గుర్తు చేశారు నేడు బిజెపి ప్రభుత్వం వర్గ పోరాటాల చరిత్ర ఉన్న తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా చరిత్రను వక్రీకరిస్తుందని అన్నారు నాటి పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని 17న నల్లగొండ పట్టణం పెదగడియారం సెంటర్లో ముగింపు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు అఖిలభారత సీనియర్ నాయకులు కామ్రేడ్ బృందా కారత్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దండెంపల్లి సరోజ, గాద నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, సర్దార్ అలీ, కాసర్ల గౌతంరెడ్డి గంజి రాజేష్ గౌరిదేవి మధుసూదన్ నర్సిరెడ్డి జాన్ రెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు

# పఠాన్ చేరులో పారదర్శకంగా విద్యా

## -వాలంటీర్ల ఎంపిక.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటం చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని విద్యా వాలంటీర్ల ఎంపికను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణ



క్యాంపు కార్యాలయంలో ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఒంటరి మహిళలకు అదనపు మార్కులు కేటాయించగా, ఆయమ్మ పోస్టుల కోసం ఏడో తరగతి ఉత్తీర్ణులు మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరైనట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యే అధ్యక్షతన విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు. ఎలాంటి సిఫార్సులు లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు, త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను మండల విద్యాధికారుల కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ మున్సిపల్-2లో 'సేవా పక్షం'

## -కార్యాచరణ ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మున్సిపపాల్ లో సెప్టెంబర్ 2 ,17 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న 'సేవా పక్షం - 2025' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బీజేపీ మండల్-2 యూనిట్ కీలక సమావేశం నిర్వహించింది.పటేల్‌గూడ ఇందిరమ్మ కాలనీలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మార్గదర్శక సూచనలు అందించారు. మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. "కార్యక్రమాల షెడ్యూలు ఇలా ఉన్నాయి". సెప్టెంబర్ 17, సేవా దివస్, తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు, సెప్టెంబర్ 18, స్వచ్ఛతా అభియాన్, సెప్టెంబర్ 21 రక్తదాన, ఆరోగ్య శిబిరం.సెప్టెంబర్ 25 పండిట్ దీనదయాళ్



ఉపాధ్యాయ జయంతి. సెప్టెంబర్ 27: దివ్యాంగులకు సామగ్రి పంపిణీ. సెప్టెంబర్ 28 బూత్ స్థాయి సమావేశం అక్టోబర్ 2 గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి. ఈ సమావేశంలో పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని 'సేవా పక్షం' విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

## -త్వరలో పెన్షనర్ల సంక్షేమ సంఘం భవన విస్తరణ

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. ఈ విషయాన్ని సభ్యులు నాకు తెలియజేయడంతో, రామచంద్రపురం ప్రెస్ క్లబ్‌తో చర్చించి భవన విస్తరణకు నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. 30 లక్షలతో పై అంతస్తు నిర్మాణం భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించామని, త్వరలో 30 లక్షల వ్యయం తో కొత్త పై అంతస్తు నిర్మించి అందులో ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. పెన్షనర్ల పాత్ర ముఖ్యమే ప్రభుత్వ సేవలలో విశేష అనుభవం కలిగిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.సన్మానం తమ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పెన్షనర్ల సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, జర్నలిస్టులు దుర్గ వల్లభ్, వాసు, సులేమాన్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి లో సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

## -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం



లోని బాలనగర్ డివిజన్, దిల్ కుష్ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. వీధి దీపాలు, రహదారులు, వరదనీటి పారుదల కాలువ నిర్మాణం, రాత్రిపూట శాంతిభద్రత సమస్యలపై స్థానికులు ప్రస్తావించగా, వెంటనే జిహెచ్ఎంసి, పోలీసు అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బస్తీలలో పర్యటనలు కొనసాగిస్తానని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ మైనారిటీ, ఎస్సీ, బిసి సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీజేయు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బుక్కా శంకర్‌రావు



లోకల్ గైడ్ తెలంగాణ (మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి): తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా బుక్కా శంకర్ రావు, సిరోలు మండల అధ్యక్షుడిగా పెద్దోజి శ్రీనివాస చారిని నూతనంగా నియమించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్ వారిని శాలువా కప్పి నియామక పత్రాలు అందజేశారు.అవసరమైతే జర్నలిస్టుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతానని, "ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిలా ఉండాలి. నిజాన్ని నిర్భయంగా రాయాలి. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు వచ్చినా టీజేయు తరపున సహకారం అందిస్తాను" అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్నది తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అని దిలీప్ యాదవ్ స్పష్టం చేశారు.

# యోగ అనేది నేటి మానవ దైనందిక జీవితంలో ఒక భాగం కాబోతుంది.

## యోగ వల్ల శారీరక దారుఢ్యమే కాకుండా మానసిక వికాసము క్రమశిక్షణ అలబడుతుంది.

## నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ )యోగా వల్ల శారీరక దారుడమే కాకుండా మానసిక వికాసము మరియు క్రమశిక్షణ అలవాటుతోందని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన 12వ సీనియర్ అంతర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్.. ను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల నుండి వచ్చిన.. యోగా క్రీడాకారులు... తమ విన్యాసాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ యోగ అనేది నేటి మానవ దైనందిక జీవితంలో.. ఒక భాగం కాబోతున్నదని అన్నారు. యోగ వల్ల, శారీరక దారుఢ్యమే కాకుండా మానసిక వికాసము మరియు క్రమశిక్షణ అలవడుతుందని.. అన్నారు. యోగ వల్ల అనేక రుగ్మతలను నయం చేసుకోవచ్చని , అన్నారు. యోగా శిక్షణా తరగతులను, ప్రాథమిక విద్యా తరగతుల నుండే తప్పనిసరి చేయాలని... అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలు కళాశాలలో.. యోగ గురువులను ఏర్పాటు చేసి విద్యార్థుల కు శిక్షణ ఇప్పించాలని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.. ఈ విషయాలను ప్రాధాన్యతలోకి తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం యోగ కు సముచితమైన ప్రాధాన్యత ఇచ్చిందని, పలువురు యోగా శిక్షకులకు, యోగాలో ప్రావీణ్యం సంపాదించిన వారికి.. నగదు సహాయం చేయడమే కాకుండా.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించిందని, యోగ కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా విన్యాసాల్లో ప్రావీణ్యం ప్రదర్శించిన పలువురికి మెమెంటోలు శాలువాలతో కంచర్ల సన్మానించారు. 12వ అంతర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ ను స్పాన్సర్ చేసి తమ సహాయ సహకారాలు అందించిన నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కి నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలియ ుజేశారు. ఈ కార్యక్రమంలో యోగా




ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ మనోహర్, తెలంగాణ యోగ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం సుధాకర్ రెడ్డి . డాక్టర్ పుల్లారావు , మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరిగిరి వెంకట్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్ , యోగా అసోసియేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి పానగల్ చెరువులో మత్స్య కార్మికుడు సింగం యాదగిరి మృతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).చేపల వేటకు వెళ్లి పానగల్ చెరువులో మత్స్య కార్మికుడు సింగం యాదగిరి (37) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగం యాదగిరి తండ్రి ముత్తయ్య. మాడుగుల పల్లి మండలం గజలాపురం గ్రామానికి చెందిన వ్యక్తి. కులం బెస్త ,వృత్తి.. చేపలు పట్టుట. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దదేవులపల్లి సంఘంలో మత్స్య కార్మిక సభ్యుడు . ప్రస్తుతం నల్గొండ పట్టణం బి టి ఎస్ ప్రాంతంలో నివసిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం మధ్యాహ్నం పానగల్ చెరువు కట్ట వద్దకు కొడుకు వరుణ్ తేజ ను తీసుకొని వెళ్లి. కొడుకును కట్టపై కూర్చోబెట్టి, తెప్పపై చేపలు పడటకు చెరువులోకి దిగాడు. శనివారం కురిసిన భారీ వర్షానికి ఎదురుగాలులు రావడంతో తేప్ప బోల్తాపడి చెరువులో మునిగిపోయాడు. ఇది గమనించిన కుమారుడు వరుణ్ తేజ చుట్టుపక్కల వారి సహాయంతో పోలీసు వారికి సమాచారం అందించారు. సాయంకాల సమయం వర్షం పడుతుండడంతో రాత్రి ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం జాలర్ల సహాయంతో మృతదేహం వెలికి తీశారు. భార్య సత్యవతి ఫిర్యాదుతో టూ టౌన్ ఎస్ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# హైదరాబాదులో ,జనవరి 25 నుండి 28 వరకు నిర్వహించనున్న ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)మహిళల సాధికారత, మహిళా హక్కుల రక్షణ కోసం పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరగనున్నాయని. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు . ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహాసభలకు దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతారని,మహిళలపై జరుగుతున్న హింస, ఆధిపత్యం వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరిగి, భవిష్యత్తు కార్యక్రమాలు నిర్ణయించబడతాయని తెలిపారు.మహాసభల విజయానికి ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, అమలు కాని వాగ్దానాలపై ఐద్వా నిరంతర పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా సదస్సులు, సెమినార్లు, చర్చాగోష్టులు విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లో అఖిల భారత మహాసభ ఆహ్వాన సంఘం సమావేశం జరగనుందని తెలిపారు.ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ,జిట్టా సరోజ, జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ, చనబోయిన నాగమణి, పాతూరి గోవర్ధన, కారంపూడి ధనలక్ష్మి, ఎస్.కె. సుల్తానా,జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి, జంజిరాల ఉమా, అరుణ, కౌసల్య, మంజుల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ...



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ గారి సతీమణి శ్రీమతి అనురాధ గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు శ్రీ బండారు దత్తాత్రేయ గారు శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ గారి ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ గారు త్వరగా కోలువాలని భగవంతున్ని



ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మిలాద్ ఉన్ నబి ర్యాలీలో సామరస్య దృశ్యం

## ముస్లిం సోదరులకు పానీయాలు అందజేసిన ఆనంద్ కృష్ణారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం పట్టణంలో ఆదివారం మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీ ఘనంగా, శాంతియుతంగా ముగిసింది. హనుమాన్ మందిరం సమీపంలోని దర్గా వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రింగ్ రోడ్డువరకు కొనసాగగా, పెద్ద సంఖ్యలో ముస్లిం భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారికి బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కెజెఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి పానీయాలు సమకూర్చారు. ఈ సందర్భంగా బొల్లారం పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా భక్తులకు పానీయాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి



పండుగలు జరుపుకోవడం సమాజంలో సామరస్యానికి నిదర్శనం. ఇలాంటి సందర్భాలు పరస్పర స్నేహాన్ని మరింత బలపరుస్తాయి అని పేర్కొన్నారు. సామరస్యాన్ని ప్రతిబింబించిన మిలాద్ ఉన్ నబి ర్యాలీ బొల్లారం ప్రజలలో చైతన్యం నింపింది.

## ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్లో చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ , హ్యాండీక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ స్టాల్ ప్రారంభం.

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). స్థానిక ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ , హ్యాండీక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ స్టాల్ ను ఆదివారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 28 తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.. ఈ ఎగ్జిబిషన్లో చేనేత వస్త్రాలు సంబంధించి, పొందూరు చేబ్రోలు పోచంపల్లి పొద్దుటూరు మంగళగిరి గద్వాల చీరాల ఢిల్లీ చందేరి బెంగాలీ బెనారస్ కోట బాంబే రెడీమేడ్స్ కలంకారీ సారీస్ డ్రెస్ మెటీరియల్స్ బెడ్ షీట్స్, తదితరులతోపాటు



హస్తకళలకు సంబంధించి కొండపల్లి ఏటిపాక బొమ్మలు హైదరాబాద్ నుంచి ముత్యాలు గ్రామ ఉద్యోగ ఆయుర్వేద ఔషధాలు లెదర్ బ్యాగులు మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్ తదితరాలను ప్రదర్శన మరియు అమ్మకం కొరకు ప్రదర్శిస్తున్నారని కంచర్ల తెలియజేశారు.. ఇవన్నీ తక్కువ రేట్లకు నాణ్యమైనవి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులను కోరారు. స్టాల్స్ యాజమాని కే ఉమేష్.. అతిధులను శాలువాతో సన్మానించారు... ఇంకా ఈ కార్యక్రమంలో.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, అనిల్ నాయక్ తదితరులు వెంట ఉన్నారు.

## భారతీయ, పాశ్చాత్య ప్రభావ సమ్మిళితమే తెలుగు సాహిత్య విమర్శ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కేంద్రీయ విద్యాలయం తెలుగు సాహిత్య విమర్శలపై పాశ్చాత్య ప్రభావం ఉన్నప్పటికీ, భారతీయ ఆలంకారిక సంప్రదాయం కూడా సమాంతరంగా మిళితమై ఉందని హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రతి వారం జరుగుతున్న విశిష్ట విమర్శ ప్రసంగ ధారావాహికలో భాగంగా ఆదివారం, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన ఆచార్య హెచ్.ఎస్. బ్రహ్మానంద రచించిన "తెలుగు సాహిత్య విమర్శ పాశ్చాత్య ప్రభావం" గ్రంథం సాహిత్య విమర్శల ఆరంభం, వికాసాలను వస్తునిష్టంగా విశ్లేషించిన గ్రంథమని అభిప్రాయపడ్డారు. ఆచార్య దార్ల మాట్లాడుతూ.. సాహిత్య చరిత్ర, పరిశోధనలను కూడా బ్రహ్మానంద విమర్శలో భాగంగానే పరిగణించారని, సిపి బ్రౌన్ పరిశోధనా కృషి, కాల్డ్వెల్ ప్రతిపాదించిన ద్రావిడ



భాషాసిద్ధాంతం వంటి అంశాలు నేటికీ చర్చనీయాంశాలుగానే ఉన్నాయని తెలిపారు. తెలుగు విమర్శలపై కేవలం ఆంగ్ల ప్రభావం కాకుండా, ఫ్రెంచ్, రష్యన్ వంటి అనేక దేశాల సాహిత్య ప్రభావం ఉందని, అందుకే బ్రహ్మానంద "పాశ్చాత్య ప్రభావం" అనే పారిభాషను వాడారని వివరించారు. సభాధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ..బ్రహ్మానంద రచనపై అరసం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇది తొలి సమావేశమని, ఈ గ్రంథం తెలుగు సాహిత్య విమర్శలో విశిష్ట స్థానం సంపాదించింద ని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం కార్యదర్శి ఆనంద్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డా. భక్తవత్సల రెడ్డి, ఆచార్య అయినవోలు ఉషాదేవి, రచయిత డా. వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి, హెచ్‌సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, డా.పి.విజయ్ కుమార్, డా.జరుపుల రమేష్, టి.రమణయ్య, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు

- పాల్గొన్న..జగదీశ్వర్ గౌడ్, ఉదయకిరణ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తో పాటు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్, ఆయన బృంద సభ్యులు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భాగంగా కర్మన్ ఘాట్‌లోతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్, నర్సింహారెడ్డికి




జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ జన్మదిన వేడుకలలో నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగిసిన ఉచిత వైద్య సేవలు

పాత్రికేయులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత

130 మంది పాత్రికేయుల కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 15 (కల్వకుర్తి) కల్వకుర్తి,వెల్దండ, చారకొండ మండలాల పత్రికా విలేకరులకు కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు విజయవంతంగా ముగిసాయి. మూడు మండలాలకు చెందిన దాదాపు 130 మందికి పైగా జర్నలిస్ట్ లు మరియు వారి కుటుంబసభ్యులకు విజయవంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయడం జరిగింది ఈ హెల్త్ క్యాంప్ ద్వారా జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి అద్దం పట్టే వృత్తి చేస్తున్నారు,వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడానికి ఎక్కువ సమయం దొరకడం లేదు,ఈ నేపథ్యంలో జర్నలిస్టులు మరియు వారి




కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంప్ లో.సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు,మొదలగు డయాగ్నొస్టిక్ టెస్టులతో వారి రిపోర్ట్ మేరకు పముఖ డాక్టర్లచే సలహాలు,సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.పాత్రికేయులు సమాజానికి నిజాన్ని అందించడానికి కష్టపడుతున్నారు, అయితే వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం,అందుకే ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించాం. జర్నలిస్టులకు,వారి కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్షలు,నిపుణుల సలహాలు,సూచనలు అందించి,వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం మా ప్రధాన లక్ష్యం,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని, ఆమనగల్ మరియు కల్వకుర్తి లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లలో మొత్తంగా 240 మందికి పైగా జర్నలిస్ట్ సోదరులకు మా సేవలు అందాయని,మా ఆరోగ్య శిబిరం సేవలు ఉపయోగించుకొని, విజయవంతం చేసిన మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులు మాట్లాడుతూ.మా ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ చూపి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు సుంకిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, మేము ప్రజల కోసం ఎప్పుడూ పనిచేస్తాం కానీ మాకు ఇలాంటి సదుపాయాలు అందించడం చాలా గొప్ప విషయమని, మాతో పాటు మా కుటుంబాలను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి,మా ఆరోగ్యం మరియు సంక్షేమానికి తన వంతుగా గొప్ప సహకారం అందిస్తూ ముందుకు సాగుతున్న టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలను ఎల్లప్పుడు గుర్తుంచుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.వివిధ మండలాల మీడియా మిత్రులతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులునరేందర్ గౌడ్, రఘు, యాదయ్య, రమేష్ నాయక్,కొండల్ యాదవ్, శ్రీపతి,శేఖర్,శ్రీను, నాగిళ్లశివ,మహేష్, కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు

-సైబరాబాద్ పోలీసులు హెచ్చరిక



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వీకెండ్ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో మొత్తం 435 మంది మద్యం మత్తులో వాహనం నడిపినట్లు పట్టుబడ్డారు. వాహనాల వారీగా కేసుల "వివరాలు ఇలా ఉన్నాయి" ద్విచక్ర వాహనదారులు: 306. మూడు చక్రాల వాహనదారులు 30. నాలుగు చక్రాల వాహన దారులు 97. హెవీ వాహనదారులు 2. పట్టుబడిన వారిని న్యాయస్థానంలో హాజరు పరుస్తాము అని మద్యం మత్తులో వాహనం నడపడం తీవ్రమైన నేరం, ఎవరు మద్యం తాగి వాహనం నడిపి ప్రాణ నష్టం కలిగించినా వారిపై భారతీయ న్యాయ సన్హిత 2023 సెక్షన్ 105 (హత్యకు సమానంకాని దోషపూర్వక హత్య) కింద కేసు నమోదు అవుతుంది. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించబడుతుంది అని హెచ్చరించారు. గత వారం 2025 సెప్టెంబర్ 8 నుంచి 2025 సెప్టెంబర్ 13 వరకు కోర్టులలో పరిష్కరించిన కేసుల వివరాలు: మొత్తం కేసులు 910. జరిమానా విధించిన కేసులు 908. ఇద్దరికి జైలు శిక్షలు విధించారు. ఒకరోజు జైలు శిక్ష ఒక వ్యక్తి. రెండు రోజుల జైలు శిక్ష ఒక వ్యక్తికి.సామాజిక సేవ శిక్షలు ఇద్దరికి. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనం నడపవద్దు, రహదారులపై ప్రతి ఒక్కరి భద్రత కోసం బాధ్యతగా డ్రైవ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ పోరాట గాథలు ఈ తరానికి పాఠ్యాంశాలు కావాలి,ప్రముఖ కవి రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా యం.వి.యన్. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి అనే అంశంపై కవి సమ్మేళనం ఆదివారం నిర్వహించబడింది. యం.వి.యన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డాక్టర్ అక్కినపల్లి మీనయ్య అధ్యక్షత వహించారు. ఈ కవి సమ్మేళనంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ కవి రచయిత ,,డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలన్నారు. దొడ్డి కొమరయ్య చాకలి అయిలమ్మ పోరాట గాథలు ఈ తరానికి పాఠ్యాంశాలు కావాలని ఆకాంక్షించారు. గతాన్ని తెలుసుకోకుండా భవిష్యత్తు నిర్మించలేం వాస్తవ తెలంగాణ చరిత్ర తెలుసుకున్నప్పుడే భవిష్యత్ కార్యాచరణ రూపొందించగలం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మూడు అంచలుగా సాగిందని 1941 నుంచి 46 వరకు భావజాల వ్యాప్తి, 1946 నుంచి 48 వరకు ప్రత్యక్ష పోరాటం, 1948 అనంతరం కూడా తెలంగాణలో దున్నేవాడికి భూమి కావాలన్న లక్ష్యంతో భారత కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటాన్ని 1951 వరకు కొనసాగించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేడు అనేక వక్రీకరణలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతున్నదని దీన్ని అడ్డుకొని వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు.ప్రముఖ కవి రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలం నాటి చైతన్యం పోరాట స్ఫూర్తి నేటి తరంలో తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు.ప్రముఖ ఆర్తి కవి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఊర్రుత లూపిన కవులు కళాకారులను స్మరించుకోవడం నేటి అవసరం అన్నారు. బండి వెనక బండి కట్టి పాట రాసిన యాదగిరి, తన బుర్రకథలతో ప్రజలను చైతన్యం చేసిన సుద్దాల హనుమంతు చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కవి రచయిత అలుగుబెల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటితరం యువతలో అభ్యుదయ ఆలోచన పెంపొందించడానికి అధ్యయన తరగతులు జరగవలసిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్ ,డాక్టర్ మహమ్మద్ హసేన, కవి విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, సిలివేరు కళా పీఠం అధ్యక్షులు సిలువేరు లింగ మూర్తి, ప్రముఖ జీవకవి మునాసు వెంకట్, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు పాలడుగు నాగార్జున, కవి రచయిత డాక్టర్ పగడాల నాగేందర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జేవివి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, ఉనికి సాహితి సాంస్కృతిక సమస్త అధ్యక్షులు బండారు శంకర్ ,నామ వెంకటేశ్వర్లు, యం.వి.యన్. విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్ సుందర్, బరిగల శ్రవన్, పాల్గొన్నారు

## ఒకప్పుడు ఆదర్శం మున్సిపల్ తెల్లాపూర్..ఇప్పుడు అంధకారం..!

-బిఆర్ఎస్ యువ నాయకుడు సాయిచరణ్ గౌడ్ అవేదన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని, కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించింది. దాదాపు రూ.200 కోట్ల నిధులు అప్పట్లో కేటాయించబడ్డాయి. ఆ ప్రాజెక్టులు, రహదారులు, డ్రైనేజీలు, కాలువలు, పార్కులు, లైటింగ్ వంటి మౌలిక వసతుల పనులు వేగంగా ప్రారంభమై ప్రజలలో ఆశలు కలిగించాయి. కానీ ఇప్పుడు ఆ కలలన్నీ కేవలం గాలికోసమే మిగిలిపోయి నట్టుగా ఉందని బీఆర్ఎస్ యువనాయకుడు సాయిచరణ్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం అభివృద్ధి పనులపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు. అప్పట్లో వేగంగా సాగిన పనులు ఇప్పుడు నత్తనడకన సాగుతున్నాయన్నది ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవం. వీధులు బీభత్సంగా మారాయి, మౌలిక సదుపాయాలు పూర్తికావడం లేదు, కాలువలు మూసుకు పోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి పరిస్థితులు ఒక మున్సిపాలిటీకి ఉండటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని సాయిచరణ్ గౌడ్ ఎద్దేవా చేశారు.ఆదర్శ మున్సిపాలిటీ అన్న మాట ఇప్పుడు కేవలం అంధకారానికి ప్రతీకలా మారింది అని ఆయన వ్యాఖ్యానించారు. తెల్లాపూర్ లో ప్రజలు ఎప్పటికప్పుడు అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని ఆశగా ఎదురు చూస్తున్నప్ప టికీ, అధికారంలో ఉన్నవారి చూపు మాత్రం ఎక్కడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రజల ప్రాథమిక అవసరాల కోసం తక్షణం తగిన నిధులు కేటాయించి, పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు ఆగ్రహంతో రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జనగామ విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ..




జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి ):- ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ జరిగిన 29 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ చోటోఖాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు, మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. పథకాలు సాధించిన వారిలో అండర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక, అండర్ 8 సంవత్సరాల బాలికల విభాగంలో చెల్లోజు అక్షయ, అండర్ 8 సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్, మహేశ్వరం అశ్విత్ చంద్ బంగారు పథకాలు గెలుపొందగా, అండర్ 14 సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఓరుగంటి అక్షిత్ మణివర్ధన్, 12 సంవత్సరాల బాలుర విభాగంలో ఓరుగంటి నిక్షిత్ మణివర్ధన్, మట్ల సామ్యేల్ జాన్, సిల్వర్ మెడల్స్ గెలుపొందగా, బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక, ఆంధ్రగుండా వర్షిని, బండ అవంతిక లు కాంస్య పథకాలు గెలుపొందారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ ఫోటో కం కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు, సురేష్, గిద్దలూరు శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

## నాలుగు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు బంద్!

- నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..
- అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు.
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.



లోకల్ గైడ్/బంట్వారం: బంట్వారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాలుగు,ఐదు రోజులనుంచి మిషన్ భగీరథ తాగునీరు పూర్తిగా బంద్ అయినట్లు ఆయా గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో,త్రాగటానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. బంట్వారం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక మహిళలు మండిపడుతున్నారు. రెండు మూడు రోజుల నుంచి పంచాయతీ నీటి ట్యాంకర్ సహాయంతో నీరు అందిస్తున్నప్పటికీ, అవి ఎందుకు సరిపోవటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు అంతంత మాత్రంగనైనా వచ్చేవి కానీ, నాలుగు, ఐదు, రోజుల నుండి పూర్తిగా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే తాగునీటి కష్టాలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సకాలంలో బస్ సర్వీసులు కొనసాగించాలి.

-రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు.



లోకల్ గైడ్/బంట్వారం: బంట్వారం నుంచి హైదరాబాదు వెళ్లే బస్ సర్వీసులు సమయానికి వస్తాలేవని...సమయానికి బస్ సర్వీసులు కోసాగించాలి అని స్థానికులు, రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం బంట్వారం మండల కేంద్రంలో బస్సు ఎదురుగా నిలబడి స్థానిక ప్రజలు, నిరసన వ్యక్తం చేశారు. గతంలో బంట్వారం నుంచి హైదరాబాద్ ప్రతిరోజు మూడు ట్రిప్పులు కొనసాగించేవారు. గత కొద్దిరోజుల నుంచి బస్ సర్వీసులను రద్దు చేశారు. అంతేకాకుండా సమయానికి బస్సు రాకపోవడంతో గ్రామస్తులు హైదరాబాద్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు డిపో మేనేజర్ స్పందించి బంట్వారం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు బస్సు సర్వీస్లను ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవాలకు రంగం సిద్ధం....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ, గోల్డ్ స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భగవాన్ దాస్ కాలనీలోని కుంజా ధర్మ ఇంటి వద్ద సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 4 వరకు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరగనున్నాయని, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు భక్తులకు పిలుపునిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలను పెంపొందించేలా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా,మూడా హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణప్రియ, భక్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సాహితీ కిరీటీ పురస్కార స్వీకార ఆహ్వానం





తొర్రూరు (లోకల్ గైడ్ ) ఆంధ్రప్రభ తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, తెలంగాణ ప్రభుత్వ తొలి ఉత్తమ సాహిత్య అవార్డు గ్రహీత, తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు, ధార్మిక సాహిత్య సామాజిక సేవకుడు, ఇమ్మడి రాంబాబుకు సాహితి కిరీటి పురస్కారానికి శ్రీ శ్రీ కళావేదిక ఎంపిక చేసి, పురస్కారం స్వీకారానికి తనకు ఆహ్వానం అందినట్లు ఇమ్మడి రాంబాబు చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో నిరంతరాయంగా సాహిత్య సంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ నిర్వహిస్తూ సాహితీ ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక వేదిక పట్టాభిషేక కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో అక్షర సేవలను , సాహిత్య సంస్కృతిక తపనను సృజనాత్మకత ప్రతిభ ను గుర్తించి, తెలుగు సాహిత్య అభివృద్ధికి చేస్తున్న అమూల్యమైన కృషికి గౌరవార్ధంగా సాహితీ కిరీటి పురస్కారాన్ని ఈ నెల 28 ఆదివారం రోజు హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరీ భూషణ్ అందజేస్తున్నట్లు తెలిపారు.

## నెహ్రూనగర్ లో "మన బస్తి బాట"
## 4వ రోజు విజయవంతం

-106వ డివిజన్ ప్రజల సమస్యలను వీధి వీధిగా తెలుసుకున్న..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ నెహ్రూనగర్ లో ఆదివారం "మన బస్తి బాట" కార్యక్రమం 4వ రోజు ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే ప్రాంతానికి చేరుకుని, వీధి వీధిగా తిరుగుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నెహ్రూ నగర్ ప్రజలు తమ సమస్యలను రవి యాదవ్ సమక్షంలో గుండె చప్పుడు వినిపించినట్టు వివరించారు.తాగునీటి సమస్య 4–5 రోజులకు ఒకసారి మాత్రమే నీరు రావడం, సరఫరా సమయాలు నిర్దిష్టంగా లేకపోవడం. డ్రైనేజీ సమస్య, పైపులు దెబ్బతిని, రోడ్లపై మురుగు నీరు పరడం. కొత్తగా వేసిన రోడ్డు పైనే డ్రైనేజీ నీరు ప్రవహించడం వల్ల రహదారులపై ఎప్పుడూ అసౌకర్యం. ప్రజా సౌకర్యాల లోపం చాలా ఉన్నది వీధి దీపాలు పనిచేయకపోవడం, పాఠశాలకు వెళ్లే చిన్నారులు బురదలో నడవాల్సి రావడం. ఆరోగ్య సమస్యలు శుభ్రత లేమి, దోమల పెరగడం, వ్యాధుల భయం.మతపరమైన స్థలాలకు, విద్యాసంస్థలకు వెళ్ళే ప్రజలు, పిల్లలు ఈ సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించు కోవడం లేదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మా అవసరాల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారు అని ప్రజలు రవి యాదవ్ ఎదుట గళమెత్తారు. ప్రజల పరిస్థితులను దగ్గరగా చూసిన రవి యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులు ప్రజల సమస్యలను పట్టించు కోవడం బాధాకరం. ఈ సమస్యలను పరిష్కరించడానికి నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను. ప్రతి సమస్యకు తక్షణమే పరిష్కారం చూపించడానికి ప్రయత్నిస్తాను. ప్రజల కోసం నిరంతరం పని చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, వెంకట చారి, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, కృష్ణ, నర్సింహా, మొహమ్మద్, దివ్య, నిరూప, నాగమణి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కుటుంబం తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక సభాకార్యక్రమం



ఖమ్మంలోకల్ గైడ్:"మానవతా రక్షతి రక్షితా:" నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, వారి భక్తులు "స్ఫూర్తి కుటుంబం – తెలంగాణ" ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలోని శ్రీ నగర్ కాలనీలోని ఎస్. ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో, ' ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు. సభనుద్దేశించి



వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం–ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు. శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందుపరచారు. వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారని శ్రీ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేసారు.మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు. మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి, గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించు కోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆళ్ళ రాజేష్ గారు పిలుపునిచ్చారు. మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి, మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. రామారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కె. రాధాకృష్ణ, వి. విక్రమ్, ఎన్. సురేష్, జె. రవింద్రబాబు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్, జె. వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ తదితరులు విచ్చేసి సభలో పాల్గొన్నారు.

## యన్మన్ గండ్ల లో చాకలి ఐలమ్మ నూతన కమిటీ ఎన్నిక



మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్14 (లోకల్ గైడ్): నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్నయన్మన్ గండ్ల గ్రామంలో చాకలి ఐలమ్మ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా శివకుమార్, ఉపాధ్యక్షులుగా బాలరాజు, గౌరవ అధ్యక్షులుగా, చెలిమే శేఖర్, గౌరవ ఉపాధ్యక్షులుగా ఆర్టీసీ జంగయ్య , ప్రధాన కార్యదర్శిగా స్టార్ శేఖర్, ప్రశాంత్, కోశాధికారిగా, మహేష్ ,మహేందర్, సలహాదారులుగా, రామస్వామి, యాదయ్య, లక్ష్మీనారాయణ వేణు, ప్రచార కార్యదర్శిగా , పులి ఆంజనేయులు కమిటీ సభ్యులుగా , మహేందర్, చిన్న, నాగరాజు, ఆంజనేయులు, నరేష్, వెంకటేష్, లక్ష్మయ్య గణేష్, రమేష్ కార్తీక్, జంగయ్య, వెంకటయ్య, రామస్వామి, శీను, నందు లక్ష్మణ్, అంజి ఈ కార్యక్రమంలో యన్మన్ గండ్ల గ్రామం చాకలి ఐలమ్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :చదువులకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులకు విద్య నందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులను నింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత పెర్కొన్నారు. చర్లకు చెందిన పద్యకవి స్వర్గీయ పెద్దాడ వెంకటేశ్వరరావు – పార్వతి, ప్రమీల దంపతుల కుమార్తె తణుకు వాస్తవ్యులు ముప్పరిశెట్టి వరలక్ష్మి – శేషారావు దంపతుల కుమారుడు హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా విదులు నిర్వహిస్తున్న ముప్పిరిశెట్టి జ్ఞానేశ్వర్ చర్లలోని కొమరం భీం విద్యార్ది నిలయం విద్యార్థులకు అవసరమైన వంట సామాగ్రితో పాటు విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగ ఆశాలత మాట్లాడుతూ గిరిజనుల వికాసం కొరకు వనవాసీ సంస్ధ ఏర్పడిందని, సంస్ధ ద్వారా గిరిజనులకు విద్య, వైద్య సౌకర్యాలను అందచేస్తున్న విషయాలను గుర్తుచేసారు. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్దులను చేర్చుకొని వారికి విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను అందిస్తోందన్నారు. కొమరం భీం విద్యార్దుల ప్రతిభా పాటవాలకు మంత్ర ముగ్దులై అనేక మంది దాతలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. హైదరాబాదులో ఉన్న జ్ఞానేశ్వర్ ఇక్కడి విద్యార్దులకు వితరణ అందచేయడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత శ్రద్దతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, కొమరం భీం విద్యార్ది నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కమిటి సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, బత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్స్ కరస్పాండెంట్ దంపతులు త్రిమూర్తులు పొన్నాడ, వాణి పొన్నాడలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విద్యా ప్రాధాన్యత, ఉపాధ్యాయుల సమాజంలో స్థానంపై మాట్లాడిన త్రిమూర్తులు, ఉపాధ్యాయ వృత్తి సమాజానికి దారి చూపించే దీపంలాంటిది. తల్లిదండ్రులు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులను జ్ఞానం, నీతి, క్రమశిక్షణ కలిగిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి అని సూచించారు. తమ పాఠశాలలలో నిబద్ధతతో



పనిచేస్తున్న ఉపాధ్యాయు రాళ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల గౌరవార్థం పాటలు, నృత్యాలు, కవితలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ కొంతమంది విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ వేడుకలో ఇంచార్జ్ పద్మావతి, సక్కుబాయి, మధుస్మీతతో పాటు సిబ్బంది, తల్లిదండ్రు లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి, ఉపాధ్యాయుల ఆశీర్వచనాలతో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మరియు జేఏసీ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )స్వాతంత్ర ఉద్యమకారుడుగా, కవిగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పాత్ర ప్రశంసనీయమైనదని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా మలుచుకున్నారని వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. బూర్గుల వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన గురుకులలో జన్మించి కవిగా, సమరయోధుడిగా, నాయకుడిగా, న్యాయవాదిగా భిన్న పాత్రలు పోషించిన బూర్గుల దేశానికే వన్నె తీసుకువచ్చారని ప్రశంసించారు. 14 భాషలలో అనర్గళంగా మాట్లాడగల సామర్థ్యం ఆయన సొంతమని అన్నారు. రక్షిత కౌలుదారు చట్టం ద్వారా నిరుపేదలకు భూములు ఇచ్చి ఆదుకున్న మహనీయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకటి చేయడం కోసం తన ముఖ్యమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప మనసు ఆయనదని అభినందించారు.షాద్ నగర్ నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన బుర్గుల పనిచేసిన నియోజకవర్గంలో తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



ఆయన చేసిన భూసంస్కరణలు దేశానికే ఆదర్శవంతంగా మారాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రాజు, బాలరాజు గౌడ్, మురళీమోహన్ (అప్పి), మాధవులు యాదవ్, ఆంజనేయులు, శేఖర్, పెంటయ్య, అంజి యాదవ్, గోపాల్ నాయక్, శీను నాయక్, అర్జున్, లక్ష్మణ్, తుపాకుల శేఖర్, మాణిక్యం, సీతారాములు, సుదర్శన్, భాస్కర్ గౌడ్, రమేష్, టీజేఏసీ నేతలు జనార్దన్, టీజీ శ్రీనివాస్, వీరేశం, కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## క్రీడాకారులతోనే దేశానికి వెలుగు
## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

అంజన్ గౌడ్ సహకారంతో

క్రికెట్ క్రీడాకారులకు రూ.1.50 లక్షల సాయం

క్రికెట్ కిట్లు, డ్రెస్సులు, బూట్లు, క్రీడా సామాగ్రి పంపిణీ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )క్రీడాకారులతోనే దేశానికి వెలుగు.. ఆ వెలుగును నిరంతరం కాపాడాల్సింది దాతలే.. నిరుపేద ఆణిముత్యాలను గుర్తించండి.. క్రీడల దిశగా వారికి ప్రోత్సాహం అందించండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.షాద్ నగర్ మినీ స్టేడియాన్ని క్రీడాకారుల కోసం కోట్లు



వెచ్చించి అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే తాను స్వచ్ఛందంగానే కాకుండా, దాతల ద్వారా క్రీడాకారులకు అవసరమైన పరికరాలు ఇచ్చి ఆదుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యే కోరిక మేరకు దాత అంజన్ గౌడ్ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా రూ. 1,50,000 విలువైన క్రికెట్ కిట్ లు, డ్రెస్సులు, బూట్లు, క్రీడా సామాగ్రి స్థానిక క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో ఎంతో ప్రతిభ ఉంటుందని, వారి నైపుణ్యానికి పదును పెడితే అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతి రెడ్డి, అసలు ముక్తార్ అలీ, బచ్చలి నరేష్, ఖదీర్, మాధవులు యాదవ్, మురళీమోహన్ (అప్పి), గోపాల్ నాయక్, షాద్ నగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు రవితేజ, కబీర్, మహమూద్, మున్నా, మతిన్, శివకుమార్, శివాజీ, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి సీనియర్ నాయకుడు సన్ గోముల శ్యాంసుందర్ రెడ్డి

నా జన్మదిన శుభాకాంక్షలు

తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు



లోకల్ గైడ్ షాద్ నగర్:– నా జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా మరియు నాకు ఫోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పార్టీ నాయకులు కుటుంబ కుటుంబ సభ్యులందరికీ మిత్రులకు శ్రేయోభిలాషులందరికీ వివిధ పార్టీ నాయకులకు వివిధ సంఘాలకు నాయకులకు మరియు పట్టణ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు

## గుల్బర్గా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్

కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ కాంగ్రెస్ నేతలు కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని హజ్రాత్ ఖజా బందే నవాజ్ దర్గాలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మహమ్మద్ ఇబ్రహీం ఇసాక్ ప్రత్యేక పూజలు చేశారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మహమ్మద్ ఇబ్రహీం కాజా ఇసాక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖంగా జీవించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేశారు.

## నిరసన చేస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ వర్కర్లు

గిరిజన హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ

వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత 10 నెలలుగా హాస్టల్ వర్కర్లకు జీతాలురాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంట్లో పూట గడవలేక, పనికి తగ్గ ఫలితం రాక దీనమైన స్థితిలో ఉన్నారని, తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం విడుదల చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ కోరారు. 2 రోజులుగా నిరసన చేస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ వర్కర్లను కలిసి వారి సమస్యలు తెలుసుకొని వారు చేస్తున్న పోరాటం న్యాయమైన పోరాటమని, వాళ్ళ డిమాండ్స్ న్యాయమైనవని, ఇందుకు నిరసనకు పూర్తి మద్దతు ముసలి సతీష్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ వర్కర్లను పర్మినెంట్ టైం స్కేల్ చేయాలని, అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ 10 నెలల పూర్తి వేతనాలను చెల్లించాలని వారన్నారు. క్యాటరింగ్ జీవో 527 ను రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం రూ 16,000ల జీతం చెల్లించాలని, 10 నెలల పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, పీఎఫ్, ఈఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు యూనిఫాంలు కూడా ఇచ్చి గుర్తింపు తీసుకురావాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్లందరిని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించి మీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బార్వద్ తాండ బస్టాండు కూల్చివేత.

- రాత్రి రెండు గంటల సమయంలో ఘటన.
- దుండగులను వెంటనే శిక్షించాలి.
- బార్వద్ తాండా వాసుల డిమాండ్.



లోకల్ గైడ్/కొట్ పల్లి: కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాధ్ బస్ స్టాండ్ ను గుర్తూ తెలియని దుండగులు కూల్చివేసినట్లు స్థానికులు తెలిపారు.దీనిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరీ అనిల్ రోడ్డు పైన బైటాయించి ఆదివారం తాండా వాసులకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా అనిల్ మాట్లాడుతూ...రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు బస్టాండ్ ను కూల్చి వేయడం జరిగింది. ఈ దుర్మార్గానికి పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండు చేశారు.స్పీకర్ నియోజక వర్గంలో ఈ విధంగా జరగడం చిగ్గు చేటు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్,యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, అధ్యక్షులు బాబు నాయక్,మాజీ సర్పంచ్ రామ్ ప్రసాద్. సంతు. ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాలు

కొందుర్గు మండల శాఖ ఆధ్వర్యంలో కార్యశాల

ముఖ్యఅతిథిగా హాజరైన మచ్చ సుధాకర్ రావు



కొందుర్గులోకల్ గైడ్ :సెప్టెంబర్ 17న గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు నిర్వహించుటకు కొందుర్గు మండల కేంద్రంలో చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యశాలకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు హాజరై మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రాబోయే పదిహేను రోజులు నాయకులు, కార్యకర్తలు అందరూ వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరం నిర్వహించి 75 మందికి తగ్గకుండా రక్తదానం చేయాలని, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం అన్ని గ్రామాలలో నిర్వహించాలని, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రజోపయోగ కేంద్రాలలో నిర్వహించాలని, దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా మొక్కలు నాటాలని, మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, వికలాంగులను, వివిధ అవార్డు గ్రహీతలను సన్మానించాలని, గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కొమరబండ శ్రీశైలం, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గుండేటి శివారెడ్డి, సీనియర్ నాయకులు మంగన్నగారి బల్వంత్ రెడ్డి, సున్నాల అంజయ్య, యువమోర్చా నాయకుడు బోయ అశోక్, ప్రధాన కార్యదర్శిలు చందు ముదిరాజ్, కార్తీక్ యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ చారి, రఘునాథ్ రెడ్డి, గోపాల్, నాయకులు వెంకట్ రెడ్డి, ఎర్ర రవి, అంజయ్య, సుభాన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నర్సింలు, సిద్దు, సతీష్ గౌడ్, లక్ష్మణ్, సందీప్, కృష్ణమాచారి, వెంకటేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం, మోడీ కోసం, ప్రజల కోసం బీజేపీ రక్తదానం

రక్తహీనత సమస్య నిర్మూలన లక్ష్యంగా బీజేపీ రక్తదాన శిబిరాలు

మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా బీజేపీ రక్తదాన శిబిరాలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )దేశం కోసం, నరేంద్ర మోడీ కోసం, పార్టీ కోసం ప్రజల బాగుకోసం సేవ చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని బీజేపీ సేవా పక్వాడ్ జిల్లా కోకన్వీనర్ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా, రక్తహీనతతో బాధపడుతున్న ప్రజలకు సహాయంగా నియోజక వర్గంలో అన్ని మండల కేంద్రాలు మరియు మున్సిపాలిటీలలో బీజేపీ తరపున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ శిబిరాల్లో పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న అనేక మంది రోగులకు సమయానుకూల వైద్య సేవలు అందేలా మనం అందరం కలసి ముందుకు రావాలి. పార్టీ శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, మోడీ అభిమానులు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో కొంత మేలు చేసినవారం అవుతామని ఇది మానవతా ధర్మం,ఇది ప్రతి ఒక్కరి బాధ్యత" అని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు.

## కల్లులో తోక పురుగులు.

- ప్రజల ప్రాణాలతో చెలగాటం.- మొద్దు నిద్రలో ఎక్షైజ్ అధికారులు.- కల్లు కాంపౌండ్ నిర్వాకులపైన కఠిన చర్యలు తీసుకోవాలి - మోత్కుపల్లి గ్రామస్తుల డిమాండ్.



లోకల్ గైడ్ /కోటపల్లి:కల్లులో తోక పురుగులు వచ్చిన ఘటన వికారాబాద్ జిల్లా,కోటపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా వున్నాయి... మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో కల్లు వ్యాపారి ఈడిగి బాలయ్య సొంతంగా తానే కల్లు తయారు చేసి అమ్మేవాడు.ఇదిలా ఉండగా ఆదివారం నాడు గ్రామంలోని కొందరు మహిళలు బాలయ్య వద్ద కళ్ళు కొనుగోలు చేసి ఇంటికి తీసుకొని వెళ్ళారు. వెళ్లి చూసేసరికి, కలలో తోకపురుగులు దర్శనమిచ్చాయి.వెంటనే మహిళలు,యువకులు,బాలయ్య దగ్గరకు వెళ్లి నిలదీశారు.దీంతో బాలయ్య స్పందించక పోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో బాలయ్య వద్ద నిల్వ ఉంచిన కల్లు పాత్రలలోనూ అన్నింటిలో తోక పురుగులు ఉండడం గమనించి గ్రామస్తులు పారబోసేశారు. కల్లును శుభ్రంగా అందించడం వ్యాపారుల బాధ్యత.కానీ మాకు అందుతున్న కల్లులో తోక పరుగులు ఉండటం అనారోగ్యానికి గురవుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.కలుషితమైన కళ్ళు విక్రహించి ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదు అనే విధంగా నిర్వాహకుడు వ్యవహరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో కల్లు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మళ్ళీ ఈలాంటి ఘటనలు జరగకుండా తక్షణమే ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## ఈగ వెంకట్రాంరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వెంకట్రాంరెడ్డిని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు పరామర్శించారు. ఈగ నారాయణరెడ్డి మృతి చెందిన వార్త తెలుసుకొని వారి స్వగృహానికి చేరుకొని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కొండారెడ్డి పల్లి గ్రామంలో సొంత డబ్బుతో రోడ్డుకు మరమ్మతులు.

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ,ప్రజలు.!



లోకల్ గైడ్ కేశంపేట: కేశంపేట మండలంలోని కొండా రెడ్డి పల్లి గ్రామం నుండి చిన్న రేవల్లి వెళ్లే రహదారి ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు మరింత దారుణంగా తయారైంది.దీంతో వాహదారులు నానా అవస్థలు పడుతున్నారు.వర్షాలకు గుంతలు పడి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పాడి,రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రైతుల ఇబ్బంది చూడలేక గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్ తన సొంత నిధులతో మట్టితో మరమ్మత్తులు చేయడం జరిగింది.కాగా, రోడ్డును ఎప్పటికి ఉండేలా రోడ్డును వేయాలని రైతులు,ప్రజలు కోరుతున్నారు.సుదర్శన్ వెంట డిలర్ శ్రీను, నిరంజన్,శ్రీను, గ్రామ రైతులు ఉన్నారు.

## గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...

**బాపుబాట గాంధేయం జగజ్జయం - ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి..**

**గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ...**

**లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు ....**



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన"కు సంబంధించిన పోస్టర్‌ను గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్..ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు %ం% స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యే నాగరాజు ని



ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:...మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు ఈరోజు సమాజానికి ఎంతో అవసరం. గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి. లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక, సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన గాంధీజీ బాపూ చూపిన మార్గంలో శాంతి, అహింస మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని కోరుతూ అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.....

## ఝురి(బి) లో చిరుతపులి సంచారం...

-భయాందోళన గ్రామస్తులు.



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ జిల్లా, తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామ శివారులో చిరుతపులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది,గత కొద్ది రోజులుగా చిరుతపులి అటుగా వస్తూ పోతుండడంతో రైతులు, గ్రామస్తులు పొలాలకు వెళ్ళడానికి భయపడుతున్నారు,గ్రామ సమీపంలోని వాగు వద్ద ఉన్న సాయినాథ్ పొలం దగ్గర, బెంబెర్ రహదారిపై చిరుతపులి సంచరించినట్లు స్థానికులు గుర్తించారు, ధర్మన్న అనే వ్యక్తి దీనిని తన మొబైల్‌లో ఫోటో తీయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది,ఈ సంఘటనతో గ్రామస్తులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు,చిరుతపులిని పట్టుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు అటవీ శాఖ అధికారులను కోరారు,రాత్రిపూట ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉందని, పంట పొలాలకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయడం లేదని వారు తెలిపారు, గ్రామస్తుల ఫిర్యాదుపై ఫారెస్ట్ అధికారులు నిఘా పెట్టి, చిరుతపులిని పట్టుకోవడానికి ఏర్పాట్లు చేయాలని,తద్వారా స్థానిక ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షుల కార్యదర్శుల స్థాయి సమావేశాం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఏప్పుడూ స్థానిక ఎన్నికల వచ్చిన బీఆర్ఎస్ పార్టీ జెడ్ పీ పీ టీ సీ, ఎంపీటీసీ, సర్పంచ్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని, భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చిన ప్రజలందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన వలన బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యే తెలం వెంకట్రావుపై ఉన్న వెతిరేకత వారు గెలిన తర్వాత ఈ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడేమే కాకుండా, వేల కొలది లారీలు నడవడం వలన భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను పాడు చేయడం, బ్రిడ్జిలు కృంగి పోవడం వల్ల రైతులకు యూరియా సరఫరా చేయకపోవటవలన ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో కేసీఆర్ పరిపాలనలో ఈ నియోజకవర్గంలో ప్రయాణికులకు ఇన్ని ఇబ్బందులు ఎప్పుడు లేవని, ముందు చూపుతో రైతులకు యూరియా కొరత లేకుండా చేసారని, 24 గంటలు కరెంటు, నీళ్లు ఇచ్చి రైతు మనసులో నిలిచిపోయారు అన్నారు. ఇంటింటికీ కుళాయిలు పెట్టిమంచి నీళ్లు ఇచ్చి ప్రజల మనసులో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం భద్రాచలం మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బార్వద్ తాండ బస్టాండు కూల్చివేత.

- రాత్రి రెండు గంటల సమయంలో ఘటన.
- దుండగులను వెంటనే శిక్షించాలి.
- బార్వద్ తాండా వాసుల డిమాండ్.

కోటిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్



లోకల్ గైడ్/కొట్ పల్లి: కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాధ్ బస్ స్టాండ్ ను గుర్తూ తెలియని దుండగులు కూల్చివేసినట్లు స్థానికులు తెలిపారు.దీనిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరీ అనిల్ రోడ్డు పైన బైటాయించి ఆదివారం తాండా వాసులకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా అనిల్ మాట్లాడుతూ...రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు బస్టాండ్ ను కూల్చి వేయడం జరిగింది. ఈ దుర్మార్గానికి పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండు చేశారు.స్పీకర్ నియోజక వర్గంలో ఈ విధంగా జరగడం చిగ్గు చేటు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్,యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, అధ్యక్షులు బాబు నాయక్,మాజీ సర్పంచ్ రామ్ ప్రసాద్. సంతు. ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ వారోత్సవ ముగింపు సభ ను విజయవంతం చేయాలి.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 17న జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ ముగింపు సభ ను విజయవంతం చేయాలని . సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మధ్య పోరాటం కాదు. ఇది ఒక వర్గపోరాటం అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంనాటి తెలంగాణ భూస్వాములకు దేశ్ ముఖ్ లకు జాగీర్దార్ లకు దేశ్పాండేలకు వ్యతిరేకంగా గ్రామాల్లో వెట్టిచాకిరీ వ్యవస్థను నిర్మూలించడం, కౌలుదారులకు న్యాయమైన కౌలును, వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచడం, పాత రుణాలు రద్దు, చిన్న సన్నకారు రైతుల పంటలను భూస్వాములనుండి కాపాడటం, దున్నే వానికి భూమి ఉండాలనే నినాదంతోఉద్యమించారు. ఈ పోరాటంలో కులాలు మతాలకు అతీతంగా వ్యవసాయ పనులు చేసే వారు, వెట్టిచాకిరి గురయ్యే అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ముస్లిం ప్రజలు కూడా ఈ పోరాటంలో పాల్గొని రాజుకు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రాణాలర్పించారు. కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్టు ఇది ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటం కాదు. నిజాం రాజు భూస్వాముల ఆగడాలు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా అందరూ కలిసి చేసిన పోరాటం ఈ విషయాలను, వాస్తవాలను ప్రజలకు వివరించాల్సి ఉంది. ఈ సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్మల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహిస్తున్నాం. ఈ సభకు రైతులు, కూలీలు, కష్టజీవులు అందరూ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గౌతం కృష్ణ, నూతన్ కుమార్, మస్తాన్,బొమ్మేనా సురేష్, బి.సుజాత, గంగ మణి, ఆవర్గ ముత్యం,తొడసం శంభు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ మండల ఆర్ఎంపీ ల కార్యవర్గం ఎన్నిక.




,నిర్మల్ : లోకల్ గైడ్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీల తానూరు మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,డివిజన్ అధ్యక్షులు మోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది,కొత్తగా ఎన్నికైన కార్యవర్గం మండల అధ్యక్షుడిగా రాజు,ఉపాధ్యక్షుడిగా నాగభూషణ్,కార్యదర్శిగా పశువుల ప్రసాద్,కోశాధికారిగా అనిల్,సహాయ కోశాధికారి బాలాజీ,గౌరవ సలహా సభ్యులు లాల్ అన్న, దత్త, ప్రవీణ్ లను ఏకగ్రీవంగం ఎన్నుకున్నారు,నూతన కమిటి సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈ కొత్త బృందం తమ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు,ఈ ఎన్నిక ఆర్ఎంపీ, పీఎంపీల ఐక్యతకు నిదర్శనమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి వైద్యులు డాక్టర్ ఎ. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కడియాలకుంట తండా అమ్మాయి ప్రతిభ

**రాష్ట్రస్థాయి కరాటే పోటీలో రెండవ స్థానం సాధించిన జస్వికా రాథోడ్**

**అభినందించిన షాద్నగర్ బిజెపి నాయకులు అందే బాబన్న మరియు వంశీకృష్ణ**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో జరిగిన స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్లో ఫరూక్నగర్ మండలం కడియాలకుంట తండా కు చెందిన మెగావత్ జశ్విక తండ్రి నరేందర్ నాయక్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఛాంపియన్షిప్ పోటీల్లో 10 సంవత్సరాల విభాగంలో కటాస్ లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని సాధించింది. దీంతో షాద్నగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందే బాబయ్య మరియు బిజెవైఎం రాష్ట్ర నాయకులు వంశీ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. అదేవిధంగా సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్ అభినందించడం జరిగింది. బెస్ట్ రెఫరీ అవార్డు అందుకున్న నరేందర్ నాయక్స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్లో బెస్ట్ రిఫరీ అవార్డును ఫరూక్నగర్ మండలం కడియాలకుంట తండాకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ లోకల్ గైడ్ షాద్నగర్ రిపోర్టర్ నరేందర్



నాయక్ గెలుపొందడం జరిగింది. అవార్డును న్యూ మార్బ్ల కుంపు గ్రౌండ్ మాస్టర్ కనకం యాదవ్ మరియు కరాటే టోర్నమెంట్ నిర్వాహకులు బాల్రాజ్ మాస్టర్ మరియు అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. బెస్ట్ రిఫర్ అవార్డు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని వచ్చే టోర్నమెంట్లో ఇంకా ఉత్సాహంతో పాల్గొంటానని మాస్టర్ నరేందర్ నాయక్ అన్నారు. అవార్డు రావడంతో యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు సీనియర్ మాస్టర్లు నరేందర్ నాయకులు అభినందించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంను పాఠ్యాంశంలో చేర్చాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్




నిజామాబాదు ,లోకల్ గైడ్ :. తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ఆదివారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో సిపిఐ నగర్ కార్యదర్శి వై.ఓమయ్య అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని తెలంగాణ ప్రభుత్వం పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు . 77వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా ఈనెల 11 నుండి 16 వరకు గ్రామ, మండల కేంద్రాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, సభలు నిర్వహిస్తూ తెలంగాణ సాయిధ రైతంగ పోరాట విలీన దినోత్సవ చరిత్రను ప్రజలకు వివరించాలని అన్నారు . సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలని కోరారు. నాడు నైజాంకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,మాక్దూమ్ మొహినుద్దీన్, ఆరుట్ల కమల రామచంద్రారెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం, రాజ్ బహుదూర్ గౌర్ ,దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, చాకలి ఐలమ్మలు భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం విరోచిత పోరాటాలు చేశారని 4500ల మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగంతోటే తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని, 3500 గ్రామాలు వేట్టి చాకిరి నుండి విముక్తి పొందాయాని అన్నారు హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న నిజాంనవాబ్ భారత్ లో విలీనం చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం బిజెపి సాయుధ పోరాట చరిత్రను హిందు- ముస్లిం పోరాటంగా వక్రీకరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట విలీన దినోత్సవంను అధికారికంగా జరపడంతో పాటు ఇట్టి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం, రంజిత్, నగర నాయకులు సక్కి. సురేష్, అనిల్, దేవేందర్, సాయమ్మ గంగామణి, ఫిరోజ్, భాను, శుభోదు, కుశాల్, తదితరులు పాల్గొన్నారు .

# అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**-6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం.. -1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు..-19,600వేల మెట్రిక్ టన్నులు పంపిణీకి సిద్ధం.. -బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా..-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి ధ్వజం..**




పెద్దపల్లి, సెప్టెంబర్14:బి(లోకల్ గైడ్)తెలంగాణా రాష్ట్రంలో యూరియాకోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్ట్రానికి సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఏపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎన్ఎస్పి సకాలంలో రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గంలో రైతులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాటం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జివిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొద్దుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 15న నడిగడ్డ తండాను సందర్శించనున్న

## -జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు..జతోతు హుస్సేన్ నాయక్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టి సారించింది. కమిషన్ సభ్యుడు జతోతు హుస్సేన్ నాయక్ సెప్టెంబర్ 15 న తండాను సందర్శించి బాధితుల నుంచి ప్రత్యక్షంగా వివరాలు తెలుసు కోనున్నారు. సీఆర్పీఎఫ్ అధికారులు తండా వాసులను ఇబ్బందులు పెడుతున్నారన్న ఫిర్యాదులపై, జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా విచారణకు హాజరు కానున్నారు. వివాదాస్పద భూముల పేరిట మియాపూర్ పరిసర ప్రాంతాల పేదల భూములపై ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై నడిగడ్డ తండా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ సంఘం ఇప్పటికే ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించింది.

# లైంగికంగా వేధింపులకు పాల్పడ్డ కొడుకును చంపిన తండ్రి



మహబూబ్ నగర్ జిల్లా (ప్రతినిధి లోకల్ గైడ్ ) సెప్టెంబర్ 14 : జడ్చర్లలో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తన తల్లిని లైంగికంగా వేధించాడని కోపంతో తండ్రే కొడుకుని కొట్టి హత్య చేశాడు.జడ్చర్ల పోలీస్ పరిధిలో ట్రైనింగ్ సెంటర్ సమీపంలో నివాసముంటున్న పాలమూరు శ్రీధర్ కుటుంబంలో ఈ విషాదకర సంఘటన జరిగింది. వివరాల ప్రకారం, శ్రీధర్ తన తల్లిని తరచూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని రాత్రి తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు పాలమూరు శ్రీధర్ మద్యం తాగి తల్లి పై అత్యాచారానికి ప్రయత్నించగా తండ్రి నాగయ్య ఆగ్రహానికి లోనై, కొడుకు తలపై బలంగా కట్టేతో కొట్టి హత్య చేశాడు.సమాచారాన్ని అందుకున్న పోలీసులు తక్షణమే చేరుకుని మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నిందితుడు నాగయ్యను అదుపులోకి తీసుకుని విచారణ



కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల సిఐ కమలాకర్ తెలియజేశారు.

# నల్లగొండ పట్టణ ఖాతాలు కూడా అర్బన్ కాలనీకి చెందిన దాసరి ప్రశాంత్ మృతి

## శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు, నగదు అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని కతాల్గూడ అర్బన్ కాలనీకి చెందిన దాసరి ప్రశాంత్ అకాల మరణం చెందినాడు అతడు కిడ్నీ సమస్యతో బాధపడుతూ మరణించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం పప్పులు నూనె చింతపండు కారం అల్లం వెల్లుల్లి వగైరా 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది. వారి కుటుంబానికి చెందిన తల్లి దాసరి సుగుణమ్మ, భార్య దాసరి సిరి ,కుమారుడు ధనుష్, కూతురు దేవాన్షి వెరీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరి ప్రగడ శ్రీనివాస శర్మ శ్రీ భక్త ఆంజనేయ స్వామి సేవా సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ పాల్గొని నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది తదితరులు కూడా పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మందమర్రి యాపల్ ఏరియా సమీపంలో చత్తీస్ గడ్ నివాసి సుకులాల్ యాదవ్ (31)అనే వ్యక్తి ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మరణించాడు.మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత 4సంవత్సరాలుగా మేస్త్రి పని చేసుకుంటు జీవిస్తున్నాడని,ఆదివారం పనికి వెళ్ళడానికి సిద్ధమవుతు భోజనం చేస్తున్నాడు,అయితే అన్నం వేడిగా ఉండటంతో చల్లార్చుకోవడానికి కూలర్ ఆన్ చేద్దామని ప్రయత్నించారు,ఆ సమయంలో కూలర్ స్విచ్ ఆన్ చేయగానే అతనికి విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారు.కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని సమీపంలోని ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు.కాగా అతని సోదరుడు



అంతకుముందే108 అంబులెన్స్కు సమాచారం అందించాడు.అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సిపిఆర్ చేసినప్పటికీ అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్ఐ తెలిపారు.

# బ్రిడ్జ్ ప్రక్కన కృంగి పోయిన లారీ! తప్పిన ఘోర ప్రమాదం!!

కామారెడ్డి ,లోకల్ గైడ్ : ముందెన్నడూ లేని విధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి ,




ఎల్లారెడ్డి నియోజక వర్గాల్లో పలుచోట్ల రోడ్డు మార్గాలు దెబ్బతిన్నాయి . మరికొన్ని చోట్ల వర్షాలకు రోడ్లు కుంగిపోయాయి. దీంతో ఓ లారీ ఎల్లారెడ్డి కి సమీపంలో అడవి లింగాల వంతెన వద్ద రోడ్డు ప్రక్కన కూరుకపోయింది. ఈ ఘటన కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారిపై అడవి లింగాల గేట్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది . లోడుతో ఓలారీ కామారెడ్డి %-% ఎల్లారెడ్డి రహదారిపై వంతెన వద్ద రోడ్డుపక్కన ఇరుక్కుపోయింది. లారీ బ్రిడ్జి పక్కకు కూరుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగలేదు. కాగా ఇటీవల కురిసిన భారీవర్షానికి పోటెత్తిన వరద కారణంగా ఈ బ్రిడ్జి తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాకపోకలను కొనసాగిస్తున్నారు. భారీ వాహనాలు వెళ్లడం కొంత ఇబ్బందిగానే ఉంది . తాత్కాలిక మరమత్తులు చేసినందున ఆ మార్గంలో తేలికపాటి వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి . కావున వర్షాల కారణంగా వచ్చే వరద తాకిడిని తట్టుకొనేలా నాణ్యతతో కూడిన శాశ్వత వంతెన పనులను చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# బతుకమ్మ కుంటను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పల్లలి





జనగాం జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి ):- జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో మార్నింగ్ వాకింగ్ చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగామ ప్రజలకు మార్నింగ్ వాకింగ్ పండుగలు జరుపుకోవడానికి కానీ ఏకైక ప్రదేశం బతుకమ్మ కుంట గత పది సంవత్సరాల నుండి గత ప్రభుత్వంలో ఈ ప్రదేశాన్ని గుర్తించి కొద్దికొద్దిగా డెవలప్ చేసుకుంటూ వస్తుంది.మున్సిపాలిటీ నిధుల తోటి కలెక్టర్ ఇక్కడ డెవలప్మెంట్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సాంక్షన్ చేసిన 30 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# తాళ్ళగురిజాల రైతు వేదిక దొంగల అరెస్టు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గత జులై నెలలో 7న రాత్రి గురిజాల రైతు వేదికలో దొంగతనానికి పాల్పడిన నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ సిహెచ్ హనోక్ తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ కి ఉపయోగపడే ఎల్ఈడీ తో ఇతర పరికరాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని ఎఈఒ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి 2నెలలుగా అన్ని కొణాల్లో దర్యాప్తు చేసినట్లు తెలిపారు.జనకాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ నసీం బేగ్,అశోక్ నగర్ కు చెందిన వర్మ శైలేష్ లు జల్సాలకు అలవాటు పడి ఈ దొంగతనానికి పాల్పడిన వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగిలించిన వస్తువులను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ పేర్కొన్నారు.నిందితులు దొంగిలించిన వస్తువులను జనకాపూర్ లోని నసీం తాత కొట్టంలో దాచి ఉంచి ఆదివారం అమ్ముకొడానికి వెళ్తుండగా బెల్లంపల్లి పట్టణ సమీపంలోని పోచమ్మ చెరువు వద్ద తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ,ఎఎస్ఐ ఆలీ,కానిస్టేబుల్ అరుణ్ లు వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితులు పట్టుబడినట్లు తెలిపారు.నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ సుమారు1లక్ష 90వేలు ఉంటుందని ఈ మేరకు నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ పేర్కొన్నారు.

# త్రివేణిలో ఘనంగా హిందీ దినోత్ లోకల్ గాడు ఖమ్మం



జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ భాషగా హిందీ ప్రకటింపబడిన కారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీని జాతీయ హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటారు. ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య భాషా సాంస్కృతిక వారధిగా హిందీ భాషను మన ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి భారత దేశ సాంస్కృతిక మరియు సామాజిక వారధిగా ఉత్తర దక్షిణ భారతదేశంలో ప్రజలు మేమంతా ఒకటే అనే భావనను పెంపొందించుకుంటూ త్రిభాషా సూత్రాన్ని అనుసరించి విద్యను అభ్యసిస్తూ ఉన్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా మనం మనగలమని అన్నారు హిందీ భాష భారతీయులందరి భాష అని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రోషన్ నియామకం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైన బొడ్డు రోషన్ కు మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆదివారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతు తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గా నియమించినందుకు మంచిర్యాల శాసనసభ్యులు,మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విశిష్టత స్థాయిలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.

# పీజీ సీట్లకై దరఖాస్తు చేసుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్,ఎంఏ పొలిటికల్ సైన్స్,ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈ నెల15లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఎంఏ పొలిటికల్ సైన్స్,ఎంఏ ఇంగ్లీష్,ఎంకాం కోర్సులలో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి టిజి సిపి గెట్2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.18,19,20తేదీల్లో వెబ్ ఆప్షన్స్,ఈనెల18నుండి 20వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు.గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు.బెల్లంపల్లిలో లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించాలని కోరారు.

# ఘనంగా సిపిఐ వార్షికోత్సవ వేడుకలు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల11నుండి 17వరకు తెలంగాణ వార్షికోత్సవాలు పురస్కరించుకొని స్థానిక సిపిఐ నాయకులు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని స్టేషన్ రోడ్డు కాలనీలో దాసరి తిరుపతి గౌడ్,రైల్వే రడగంబాల బస్తిలో అక్కపెల్లి బాబులు పార్టీ జెండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి లు మాట్లాడుతు దేశంలో 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించారని,భారత స్వాతంత్ర సంగ్రామములో భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతో ముఖ్య పాత్ర పోషించిందన్నారు.స్వాతంత్రం సిద్ధించేంతవరకు అలుపెరుగని పోరాటాలు చేసిందని,తెలంగాణలో నైజాం నిరంకుశ పాలనకు దౌర్జన్యాలకు,జమీందారీ,దొరలకు వ్యతిరేకంగా ప్రజానీకాన్ని చైతన్యం చేసి దొరల నుండి బానిసత్వ విముక్తి కోసం పోరాడిన చరిత్ర ఉందని అన్నారు.దున్నేవాడికి భూమి కావాలని సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు వీర మరణం చెందారని,3వేల గ్రామాలను విముక్తి చేసి10లక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు కమ్యూనిస్టులు పంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లం తిలక్ అంబేద్కర్,డిఆర్ శ్రీధర్,గుండ చంద్ర మాణిక్యం,రత్నం రాజం,మంతెన రమేష్,బొంకూరి రామచందర్,కొండపల్లి నరసయ్య,తిరుపతి,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధాని కర్కీ సంచలన ప్రకటన



ఖాట్మాండ్: నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో అట్టుడికిన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా సుశీలా కర్కీ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం, ప్రధాని సుశీలా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆందోళనల్లో భాగంగా ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా.. నేపాల్‌లో నిరసనలు, ఆందోళనల వేళ ప్రభుత్వ ఆస్తు?లను ధ్వంసం చేసిన ఘటనపై దర్యాప్తు చేపడతామని స్పష్టం చేశారు. తాను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదని తెలిపారు. ఆరు నెలలకు మించి ఈ పదవిలో ఉండబోమని, ఆ తర్వాత కొత్త పార్లమెంట్‌కు బాధ్యతలను అందిస్తామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికే బాధ్యతలు చేపట్టాం. దేశ పునర్నిర్మాణానికి ప్రజలందరి సహకారం అవసరమని, వారి మద్దతు లేకుండా తాము విజయం సాధించలేమని అన్నారు. ఇక, ఈరోజు తాత్కాలిక ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది.ఇదే సమయంలో ప్రధాని కీలక ప్రకటన చేశారు. ఇటీవల జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అధికారికంగా 'అమరవీరులు'గా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఇది ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవంగా భావిస్తున్నారు. అధికారం కోసం కాకుండా దేశాన్ని తిరిగి గాడిన పెట్టడానికే తాము వచ్చినట్టు వెల్లడించారు. దీంతో, ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నేపాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు




హైదరాబాద్: ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయకపోతే ఈనెల 15 నుంచి కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది.ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసిన సమాఖ్య సభ్యులు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాసేపట్లో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగే ఈసమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణా రావు పాల్గొననున్నారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నిక గెలుపు కోసం క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు.పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సీఎం సూచించారు.పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు."నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి. కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది. పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపైనే ఉంది. మీ పనితీరుతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నా. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి" సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన ఘటన.. మూడో కాన్పులో నలుగురికి జన్మ!

సాతారా: మహారాష్ట్రలోని సాతారా జిల్లాలో ఓ మహిళ ఒకే కాన్పులో నలుగురు బిడ్డలకు జన్మనిచ్చింది.



అయితే, ఇది ఆమెకు మూడో కాన్పు కావడం విశేషం. తొలి సంతానంలో ఇద్దరు కవలలు (ఓ బాలుడు, బాలిక) ఉండగా..రెండో కాన్పులో ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తాజాగా నలుగురిలో ముగ్గురు అమ్మాయిలు, ఒకరు అబ్బాయి అని వైద్యులు వెల్లడించారు. వారి బరువు 1200గ్రాముల నుంచి 1600 గ్రాములుగా ఉందన్నారు. తక్కువ బరువు కారణంగా ప్రస్తుతం వారిని ఎన్‌ఐసీయూలో ఉంచినట్లు తెలిపారు.విద్యార్థుల కళ్లల్లో ఫెవిక్విక్.. ప్రిన్సిపాల్ సస్పెన్షన్‌పూణె జిల్లా సస్వాద్‌కు చెందిన మహిళ ఉద్యోగరీత్యా కోరెగావ్‌లో నివసిస్తోంది. రెండు రోజుల క్రితం సాతారా జిల్లా ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆరోగ్య తీవ్రత దృష్ట్యా సిజేరియన్ చేయాలని నిర్ణయించి తక్షణమే పూర్తిచేశారు. ఆపరేషన్ విజయవంతం అయ్యిందని, ఆమె కోలుకుంటోందని వైద్యులు వెల్లడించారు. అయితే, గతంలో ఒకేకాన్పులో నలుగురికి జన్మనిచ్చిన ఘటనలు ఉన్నప్పటికీ.. సాతారా జిల్లా ఆసుపత్రిలో మాత్రం ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు.

# పోటీ చేస్తా లేదు లేదు నేనే పోటీ చేస్తా..!



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ రణరంగం మొదలైంది. ఒకవైపు పార్టీ గెలుపు కోసం వ్యూహాలు రచించాల్సిన నాయకులు, మరోవైపు టికెట్ కోసం తమ అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ టికెట్‌ను గెలిచి తీరాలని పట్టుదలతో ఉన్నారు. అయితే, ఆయన కేవలం టికెట్‌తో సంతృప్తి చెందడం లేదు. తాను గెలిస్తే కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానానికి ఒక షరతు విధించి, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు.తాను స్థానికుడినని, పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచానని అంజన్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు. తమ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం లభించలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ డిమాండ్ చేశారు.మరోవైపు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఈ ఉపఎన్నికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఆదేశిస్తే ఏ నియోజకవర్గం నుంచైనా పోటీకి సిద్ధమని చెప్పి, జూబ్లీహిల్స్ టికెట్‌పై తనకు ఆశ ఉందని పరోక్షంగా తెలిపారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరుకు దారితీస్తున్నాయి. ఇలా నాయకుల మధ్య విభేదాలు బయటపడటం పార్టీ గెలుపు అవకాశాలను దెబ్బతీస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో, జూబ్లీహిల్స్ టికెట్ ఎవరికి దక్కుతుంది? అంజన్ కుమార్ షరతును అధిష్ఠానం అంగీకరిస్తుందా? ముఖ్యంగా, నాయకుల మధ్య ఈ అంతర్గత విభేదాలతో అసలు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో గెలుస్తుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్నాయి. ఈ ఉపఎన్నిక పార్టీకి ఒక సవాల్‌గా మారే అవకాశం కనిపిస్తోంది.

# రీల్స్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు.. యువకుడిని తిట్టిన సీఐ.. విజయవాడలో ఉద్రిక్తత..!

విజయవాడ రోడ్డులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఫుడ్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. యూట్యూబర్లతో కలిసి రీల్స్ చేస్తున్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించని యువకులను మందలిస్తున్నట్టు వీడియోలు చేస్తున్న క్రమంలో ఓ సీఐ బూతులు తిట్టారు. దీంతో యువకులు పోలీసులకు ఎదురు తిరిగారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి మిగతా వాహనదారులు మద్దతుగా నిలిచారు. దీంతో అదనపు సిబ్బందిని ఘటన స్థలానికి రప్పించారు పోలీసులు.. ఈ ఘటనపై సీఐ కిషోర్ యువకులకు క్షమాపణలు చెప్పారు. మద్యం సేవించి ఉన్నామంటూ తమను బూతులు తిట్టిన సీఐపై చర్యలు తీసుకోవాలని యువకుల డిమాండ్ చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో కుండపోత.. బయటకు రాకండి..

కాలర్ మైక్ పెట్టుకుని విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు.. సోషల్ మీడియాలో తమను దోషులుగా చూపిస్తారని యువకుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ చలనాలు ఉన్నందుకు బూతులు తిట్టారని, ఇంటి దగ్గర నుంచి డబ్బులు తెప్పిస్తామని బతిమాలినా వినకుండా అందరిలో పరువు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బెజవాడ పోలీసుల వైఖరి చర్చనీయాంశంగా మారింది. కింద స్థాయి సిబ్బందిపై పట్టు లేకపోవడంతో ఎవరికి వారు రీల్స్‌తో ప్రమోషన్స్ చేసుకుంటున్నారని జనాలు మండిపడుతున్నారు..

# ఖతార్‌లో 50 ముస్లిం దేశాల సమావేశం.. ఇజ్రాయెల్‌కు ప్రమాదం ఉందా..




ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఇదే సమయాంలో ఖతార్ రాజధాని దోహాలో సోమవారం నుంచి అరబ్ ఇస్లామిక్ సమ్మిట్ జరుగుతోంది.ఇందులో 50 కి పైగా ముస్లిం దేశాలు పాల్గొనబోతున్నాయి. ఇజ్రాయెల్ దాడి తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ముస్లిం దేశాలు కలిసి సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. ఈ సమావేశం ఇజ్రాయెల్‌ను మాత్రమే కాకుండా, అమెరికాను కూడా కలవరపెడుతుంది.ఇజ్రాయెల్‌పై ముస్లిం దేశాల కోపం..గాజాలో ఇజ్రాయెల్ చేసిన దానితో ముస్లిం దేశాలు ఇప్పటికే కోపంగా ఉన్నాయి. కానీ ఖతార్‌లో దాడి తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దానికి తోడు ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌ను ఇజ్రాయెల్ మందలించిన తీరుపై కూడా ముస్లిం దేశాలకు కోపం తెప్పించినట్లు సమాచారం. ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడితో అమెరికాకు మద్దతు ఇచ్చే గల్ఫ్, అరబ్ దేశాలు కూడా ఐక్యంగా ఉండాల్సి వచ్చిందని వినికిడి. ఇది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలలో మరింత ఉద్రిక్తతను పెంచింది. ఈ అత్యవసర శిఖరాగ్ర సమావేశం అరబ్ లీగ్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (%ూ×జ%) సభ్యులను ఒకచోట చేర్చుతోంది. ఇప్పటికే ఆదివారం విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముసాయిదా తీర్మానం చర్చించినట్లు సమాచారం. అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబుల్ ఘైత్ అషార్క్ అల్-అవ్సత్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సమావేశం ఖతార్ ఒంటరిగా లేదని సందేశం ఇస్తుందని, అరబ్, ఇస్లామిక్ దేశాలు దోహాతో ఉన్నాయని ప్రపంచానికి తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.శత్రువులను వదలం.. నెతన్యాహు అల్టిమేటంసెప్టెంబర్ 9 దాడిపై ముస్లిం దేశాలు ఇజ్రాయెల్‌ను చుట్టుముట్టినప్పుడు కూడా ఆ దేశ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు వెనక్కి తగ్గలేదు. శత్రువు ఎక్కడ దాక్కున్నా వారిపై దాడి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఖతార్ ప్రభుత్వానికి ఆయన హెచ్చరికలు జారీ చేశారు. హమాస్ నాయకులను వారి దేశం నుంచి బయటకు తీసుకురావాలని లేదా వారిని న్యాయంగా తమ ముందు నిలబెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఖతార్ అలా చేయకపోతే తామే వారిని శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. దాదాపు రెండు ఏళ్లుగా జరుగుతున్న గాజా యుద్ధాన్ని ఖతార్ ఒక పక్క ముగించడానికి ప్రయత్నిస్తుండగా, ఇజ్రాయెల్ శాంతి అవకాశాలను నాశనం చేస్తోందని దోహా ఆరోపించింది.ప్రముఖ అరబ్ దేశమైన యుఎఇ కూడా దోహాపై ఇజ్రాయెల్ దాడిపై కోపంగా ఉన్నట్లు సమాచారం. శుక్రవారం ఈ అంశంపై ఇజ్రాయెల్ డిప్యూటీ రాయబారిని పిలిపించి మందలించింది. ఖతార్ స్థిరత్వం సౌదీ అరేబియాతో సహా గల్ఫ్ సహకార మండలి (జిసిసి)లోని అన్ని సభ్య దేశాల భద్రత, స్థిరత్వంలో అంతర్భాగమని యుఎఇ స్పష్టం చేసింది.అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్ ఇజ్రాయెల్ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ దాడి ఇజ్రాయెల్, అమెరికా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లలేదని ఆయన అన్నారు. ఖతార్ శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్న మిత్రదేశంగా ట్రంప్ పేర్కొన్నారు. అలాగే హమాస్‌ను నిర్మూలించడం ప్రశంసనీయమైనదని అన్నారు. ఖతార్‌లో నివసిస్తున్న హమాస్ నాయకులను తొలగించడంతో గాజాలో ఇప్పటికీ ఖైదు చేసిన బందీలను విడుదల చేయడానికి ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోతుందని నెతన్యాహు చెప్పారు. అలాగే 2023 అక్టోబర్ 7న హమాస్ దాడులతో ప్రారంభమైన యుద్ధాన్ని ముగించడానికి కూడా మార్గం సుగమం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అసోంలో భారీ భూకంపం... అక్కడే ప్రధాని మోదీ



ఈశాన్య రాష్ట్రం అసోంలో ఆదివారం సాయంత్రం భూకంపం సంభవించింది. గౌహతి సమీపంలో స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.41 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతతో భూకంపం వచ్చినట్టు నేషనల్ సిస్మాలజీ సెంటర్ తెలిపింది.దీని ప్రభావంతో ఉత్తర బెంగాల్ సహా సరిహద్దుల్లో భూటాన్‌లోనూ భూప్రకంపనలు నమోదయ్యింది. పది రోజుల కిందట అసోంలోని సోనిత్‌పూర్‌లో సెప్టెంబరు 2న 3.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. ప్రస్తుత భూకంపం కారణంగా జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇప్పటి వరకూ ఎటువంటి సమాచారం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ఆదివారం అసోంలో పర్యటించారు. ఆ రాష్ట్రంలో ఆయన పర్యటన సాగుతున్న సమయంలో భూకంపం రావడంతో ఆందోళన నెలకుంది.అసోం సీఎం హిమాంత బిశ్వ శర్మ స్పందిస్తూ.. 'భూకంప కారణంగా భారీ ప్రాణ, ఆస్తి నష్టంపై ఎటువంటి నివేదికలు లేరు.. పరిస్థితులను అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తోంది' అని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసోం మాజీ సీఎం, కేంద్ర మంత్రి శర్వానంద్ సోనోవాల్ సూచించారు. 'అసోంలో భారీ భూకంపం సంభవించింది.. అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను.. అప్రమత్తంగా ఉండాలి' అని ఎక్స్ (ట్విట్టర్)లో ఆయన ట్వీట్ చేశారు.కాగా, అసోం భూకంపం ప్రస్తుతం ఎక్స్‌లో ట్రెండ్ అవుతోంది. గువహటి ప్రజలు ఎక్స్ వేదికగా ఫోటోలను, సమాచారాన్ని పంచుకుంటున్నారు. భూకంపంతో ఇళ్లలో వస్తువులు, పూల కుండీలు, సామాగ్రి కదులుతుండటం, గోడలు బీటలు వారడం వంటివి ఉన్నాయి. కాగా, పది రోజుల కిందట అఫ్గనిస్థాన్‌లో చోటుచేసుకున్న భూకంపంలో 1000 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వేలాది మంది గాయపడ్డారు. భారీ ప్రాణ, ఆస్తినష్టం సంభవించింది.కాగా, మేఘాలయ, మణిపూర్, త్రిపుర ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చినట్లు తెలిపారు. అలాగే, పొరుగున ఉన్న బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ ఈ భూకంప ప్రభావం కనిపించింది. అక్కడ కూడా భూమి కంపించినట్టు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, దీని తీవ్రత గురించి స్పష్టత రాలేదు.

# 'నా బ్రెయిన్ విలువ రూ.200 కోట్లు'.. గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు నెలకు రూ.200కోట్ల ఆదాయం వస్తుంది. ఎవర్నీ మోసం చేసి సంపాదించాల్సి ఖర్మ పట్టలేదంటూ నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.దేశవ్యాప్తంగా వాతావరణ కాలుష్యం తగ్గింపుతో పాటు ఇతర ఉపయోగాల్ని దృష్టిలో ఉంచుకుని 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాలు జరపాలంటూ కేంద్రం నిర్ణయించింది. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాల అంశంలో తన కుటుంబం ఆర్థికంగా లబ్ది పొందుతోందంటూ వచ్చిన ఆరోపణల్ని గడ్కరీ ఖండించారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. 'ఈ సందర్భంగా నా బ్రెయిల్ విలువ రూ.200కోట్లు.. నేను మోసంతో కాదు, నిజాయితీతో సంపాదిస్తున్నాను. నా కుమారులు వ్యాపారంలో ఉన్నారు. నేను వారికి సలహాలు ఇస్తాను. కానీ మోసం చేయను. ఇటీవల నా కుమారుడు ఇరాన్ నుంచి 800 కంటైనర్ల యాపిల్స్‌ను దిగుమతి చేశాడు. అలాగే 1000 కంటైనర్ల అరటిపళ్లను ఎగుమతి చేశాడు'అని చెప్పారు.నాకు డబ్బుకు కొదవలేదు. షుగర్ ఫ్యాక్టరీ, డిస్టిల్లరీ, పవర్ ప్లాంట్ వ్యాపారాలు ఉన్నాయన్న గడ్కరీ.. ఇవన్నీ వ్యక్తిగత లాభం కోసం కాకుండా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చేస్తున్నానని స్పష్టం చేశారు. కొద్దిరోజుల క్రితం ఓ సందర్భంలో ఈ20 ఇంధనంపై వస్తున్న విమర్శలపై గడ్కరీ స్పందించారు. 'తనపై రాజకీయంగా కుట్ర జరుగుతోందని, అందుకు పెయిడ్ సోషల్ మీడియా ప్రచారం జరుగుతోందని ఆరోపించారు.సుప్రీంకోర్టు కూడా ఈ20 ఇంధనంపై దాఖలైన పిల్ ను తిరస్కరించిందని గడ్కరీ గుర్తు చేశారు. ఈ విమర్శలన్నీ తనను రాజకీయంగా దెబ్బతీయడానికి పెట్రోల్ లాబీలు చేస్తున్న ప్రయత్నాలని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం తాను ఈ నిర్ణయం తీసుకున్నానని, రైతులకు మంచి జరిగే వరకు తన ప్రయత్నాలు కొనసాగిస్తానని గడ్కరీ స్పష్టం చేశారు.ఈ ఇంధనం సురక్షితమైనదే. ఇది దిగుమతి ప్రత్యామ్నాయంగా, ఖర్చు తగ్గించే, కాలుష్యాన్ని తగ్గించే, రైతులకు మేలు చేసే విధంగా రూపొందించామన్నారు. అంతేకాక, వాహనాల స్క్రాప్ విధానాన్ని ప్రోత్సహించేందుకు జీఎస్టీ రాయితీ ఇవ్వాలని ఆర్థిక మంత్రికి సూచించానని కూడా గడ్కరీ వెల్లడించారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

స్నేహితం సమాజ హితం మానవ జీవితం లో బాల్యం అవేది ఒక గొప్ప మధురానుభూతి ఆ సమయంలో దొరికిన స్నేహం కాని స్నేహితులు కాని అనుబంధం అనేది కలకాలం ఉంటుంది. గాంధారికి చెందిన పూర్వ విద్యార్థులు 1996-97 బ్యాచ్ విద్యార్థులు కింద తమ 25 వ వార్శికోత్సవానికి తమ మిత్రుల కుటుంబంతో కలిసి తమ తోటి మిత్రుల ఆర్థిక స్థితిగతులను నిరంతరం తెలుసుకుంటూ వారి పిల్లలకు అయ్యే ఖర్చులు భరించడం, అకస్మాత్తుగా ఎవరైన మరనీస్తే వారికి తక్షణమే వారి శక్తి మేర ధన ఆర్థిక సహాయం చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తూ గాంధారి మండలంలో యువతకు అనేక సందర్భాల్లో ఆదర్శంగా ఉన్నారు.గాంధారి మండల కేంద్రానికి చెందిన మిత్రుడు పత్తి వెంకట్ పది రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబానికి 1996-97 చెందిన మిత్రులు ఆర్థిక సహాయంగా 50వేల నగదును వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రోజున అందజేశారు. వృత్తిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఉన్నామంటూ పూర్వ విద్యార్థులు, మిత్రులు మాజీ సర్పంచ్ సంజీవ్, ఆకుల బాల కిషన్, నరేష్ గౌడ్, విష్ణువర్ధన్, రాజు, శివ, తూర్పు రమేష్,నీల రవి, బాలకృష్ణ గౌడ్, రాజేందర్, ముస్తఫా,విష్ణు, ప్రకాష్, శివకుమార్, సంతోష్ రెడ్డి, దేవి సింగ్, విద్యార్థులు, విద్యార్థినీలు, కూడా తమ వంతు సాయం చేశారు

# పూర్ణ మార్కెట్ దగ్గర అగ్ని ప్రమాద దుకాణదారుడు బాధితుడికి త్వరలోనే ఆర్థిక చేయూతని ఇస్తామని హామీ ఇచ్చిన సీతం రాజు సుధాకర్



ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం35వ వార్డు పరిధిలో పూర్ణ మార్కెట్ దగ్గర నిన్న సంభవించిన అగ్ని ప్రమాద సంఘటన తెలుసుకొని పుటాహుటిన దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతం రాజు సుధాకర్ 35వ వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మరియు 35 వ వార్డు అధ్యక్షులు స్వచ్ఛ సర్వేక్షన్ డైరెక్టర్ బుచ రామిరెడ్డి కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి జరిగిన ఆస్తి నష్టాన్ని పూడ్చేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది సంఘటన సంభవించిన ఆ దుకాణదారుడు కి గోవిందు అనే బాధితుడికి త్వరలోనే ఆర్థిక చేయూతని ఇస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది.కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విల్లూరి భాస్కరరావు జన్మదిన వేడుకలు ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా సీతంరాజు సుధాకర్ 500 మంది కి బియ్యం పంపిణీ



ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ మాజీ స్టాండింగ్ మెంబర్ విల్లూరి భాస్కరరావు జన్మదిన వేడుకలు అంబరాలు అంటే సంబరాలతో ముగింపు వేడుకలు ఈ రోజు మన 35 వ వార్డులో ఉన్న ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం లో 35వ వార్డు జీవీఎంసీ సిబ్బంది మలేరియా శానిటేషన్ యూజీడి డ్రింకింగ్ వాటర్ స్ట్రీట్ లైట్స్ మరియు ఆర్పీలు రిసోర్స్ పర్సన్స్ జీవీఎంసీ 35 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరికీ వారానికి సరిపడగా ఐదు కిలో ల సన్న బియ్యం విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా వారందరికీ సుమారు 500 మంది జీవీఎంసీ సిబ్బంది కి పంపిణీ చేయడం జరిగినది కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజల పక్షపాతని అలాగే సీతం రాజు సుధాకర్ కూడా అదే మార్గం లో పేదల పక్షపాతిగా ఉన్నారని అలాగే 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు కూడా పేదల పక్షపాతిగా ఈరోజు పుట్టినరోజు వేడుకలు ఫైవ్ స్టార్ హోటల్ లో కాకుండా కుటుంబంతోని ఫ్రెండ్స్ తోని కాకుండా అతనికి పునర్జనమని ఇచ్చిన 35వ వార్డు పేద ప్రజల మధ్యన పేద ప్రజల మధ్యన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 35వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# 39వార్డులో క్యాన్సర్ పేషెంట్ కి వాసుపల్లి పది వేలు సాయం



తాను పుట్టి పెరిగిన ఇంటిలో నివాసం ఉంటున్న ముస్లిం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. దక్షిణ నియోజకవర్గ 39 వ వార్డు కి చెందిన క్యాన్సర్ పేషంట్ మహమ్మద్ రహమతుల్లా కి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. 39వ వార్డు అధ్యక్షుడు ముజీబుఖాన్ ద్వారా విషయం తెలుసుకుని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాను అందిస్తున్న నిర్విరామ ఆర్థిక సహాయం లో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో పేదలు అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుపల్లి తన సొంత నిధులతో మెడికల్ ఖర్చులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. క్యాన్సర్ బారిన పడిన మహమ్మద్ రహమతుల్లా కి ధైర్యం చెప్పారు. అనారోగ్యానికి కారణమైన వాటికి దూరంగా ఉండాలన్నారు. మందుల కన్నా మనోధైర్యంతో క్యాన్సర్ను జయించవచ్చునని అన్నారు. మెడికల్ పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తనని నేరుగా సంప్రదించాలని వాసుపల్లి ఆయన కుటుంబ సభ్యులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,సౌత్ మినర్టీ ప్రెసిడెంట్ బాబ్జి, సత్య, మాధురి, బుజ్జి, నూకరత్నం, సలీం, ప్రసాద్, వెంకటి, శ్రీను, వెంకటి తదితర్లు పాల్గొన్నారు.

# 27వార్డులో గణనాథుని అనుపోత్సవానికి వాసుపల్లి పది వేలు విరాళం



: దక్షిణ నియోజకవర్గం లి27వ వార్డు దొండపర్తి భారీ గణనాథుడిని అనుపోత్సవానికి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ 10 వేలు విరాళం అందజేశారు . వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వర్ రెడ్డి, శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజ మహోత్సవ కమిటీ సభ్యులకు రూ.10వేల నగదను ఆశీలమెట్ట కార్యాలయంలో అందజేశారు . ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎంతో వైభవంగా నిర్వహించే స్వామివారి నిమజ్జనం విజయవంతం కావాలని కోరారు. ఆరవ వార్షికోత్సవంలో స్వామివారినీ లంబోదరుడిగా దర్శనం కల్పించారన్నారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాల్లో తనని కూడా భాగస్వామ్యం చేయడం పట్ల కమిటీ సభ్యులను నీలాపు సర్వేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ గణపతి దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిట్టి బోన్ శివశంకర,పెద్దాడ రమణమ్మ,అంగట్ కుమారి, సాడి వరలక్ష్మి,సంపంగి చిన్ని, బాడుతమని వెంకట,పిడింట్ల రవణమ్మ,పద్మనాభం రాజా, మద్య పరశురాం,పాల సూర్య ప్రకాష్ రెడ్డి,పెద్ద రమణ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు అంకురార్పణ



విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ సెంచరీ క్లబ్, వంకల వీధి యూత్ వారు ఏర్పాటు చేస్తున్న శ్రీ దుర్గా దేవి ఉత్సవాలకు రాట కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ అమ్మవారి ఉత్సవాలకు అంకురార్పణ చేసిన జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా తంగడపల్లి గ్రామంలో ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### తంగడపల్లి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్

### ప్రజలతో, ప్రజల కోసం – ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు ఉత్సవం




ప్రజా నాయకుడికి విస్తృత స్థాయిలో శుభాకాంక్షల వెల్లువ చేవెళ్ల మండల తంగడపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎలివేటి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఈరోజు ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయన ఇంటికి అభిమానులు, కార్యకర్తలు, బహుమతులు, పూలమాలతో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తంగడపల్లి అనుబంధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనను సన్మానించారు.ప్రతి ఒక్కరూ శ్రీకాంత్ రెడ్డి ను "ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉంటూ సేవ చేసే మన నాయకుడు" అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల పట్టణ ప్రజలు కూడా చరవాణి (ఫోన్ కాల్స్, సందేశాలు) ద్వారా శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయనపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.అలాగే అతిథుల కోసం అనేక రకాల ప్రత్యేక వంటకాలు వడ్డించారు. రుచికరమైన పులిహోర, బిర్యానీ, కూరగాయ వంటకాలు, పాయసం, స్వీట్లు వంటి వంటకాలతో విందు రాజకీయం కొనసాగింది. వచ్చిన ప్రతి ఒక్కరూ ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తూ వేడుకలో భాగమయ్యారు. చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి దేవర సుమత వెంకట్ రెడ్డి గోనె ప్రతాప్ రెడ్డి స్వయంగా వచ్చి శ్రీకాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ మా పార్టీకి అంకితభావంతో పనిచేసే విశ్వసనీయ నాయకుడు. ప్రజలతో అనుబంధం, సేవా తపన, పట్టుదల ఇవన్నీ ఆయన వ్యక్తిత్వాన్ని మరింత బలంగా నిలబెడుతున్నాయి. భవిష్యత్తులో పెద్ద రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తాడని నాకెంతో నమ్మకం ఉందని చెప్పారు.జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరగగా తంగడపల్లి మాత్రమే కాదు, మొత్తం చేవెళ్ల మండలం నిండా పుట్టినరోజు సందడి నెలకొంది. "ప్రజలతో ఉండే తత్వమే శ్రీకాంత్ రెడ్డి బలం" అని హాజరైన వారంతా చర్చించుకుంటున్నారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మీడియా ద్వారా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి దేవర సుమతవెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి ఎలిగేటి సురేందర్ రెడ్డి బాల్ రెడ్డి తంగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు తరలితులు పాల్గొన్నారు

# : గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు



:హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యే నాగరాజుని ఆహ్వానించారు ఈసందర్భంగామాట్లాడిన ఎమ్మెల్యేనాగరాజుమాట్లాడుతూ మహాత్ముడు చూపిన శాంతి, అహింస,స్వదేశీ మార్గాలు ఈరోజు సమాజానికి ఎంతో అవసరం.గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి. లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక, సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన గాంధీజీ బాపూ చూపిన మార్గంలో శాంతి, అహింస మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని, బాపు బాట గాంధేయం, జగ యజ్ఞం, ఇంటింటా గాంధీ, ప్రతి హృదయంలో శాంతి, అని కోరుతూ అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు



# నగరంలో జింక మాంసం కలకలం.. ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు..




నగరంలో జింక మాంసం కలకలం రేపింది. టోలిచౌకిలో జింక మాంసం అక్రమ రవాణాను అధికారులు బట్టబయలు చేశారు. పక్కా సమాచారం మేరకు మావిన్ క్లాసిక్ అపార్ట్మెంట్ వద్ద అధికారులు అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. సోదాల్లో 10 కిలోల జింక మాంసం, 3 జింక కొమ్ములు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటితో పాటు బొలెరో వాహనం 4716) సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.జింక మాంసం రవాణా చేస్తున్న మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇక్బాల్ అనే ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మాంసం, బొలెరో వాహనాన్ని అటవీ శాఖ అధికారులకి అప్పగించినట్లు పేర్కొన్నారు. నిందితులపై వన్యప్రాణి రక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిందితులకు జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా తప్పదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ వన్యప్రాణి రక్షణకు సహకరించాలని సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ విజ్ఞప్తి చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ గణేష్



:రేపల్లె నియోజకవర్గం సాక్షి రిపోర్టర్ మరియు పార్టీకి విధేయులు పోలబోయిన నాగబాబు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకోవడం జరిగింది అట్టాగే కంచర్ల జున్ను మరియు సయ్యద్ నాసర్ వలి మరియు నల్లూరు పాలెం కి చెందిన సుఖవాసి శ్రీకాంత్ ఆరోగ్యం బాగోలేదు అనే విషయం తెలుసుకున్న రేపల్లె వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా''ఈవూరు గణేష్ కొరకురామర్శించి ఆర్థిక సాయం అందించి వారికి వారి కుటుంబానికి పార్టీ అన్నివేళ అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ కరేటి శేషగిరిరావు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు చిత్రాల ఓబేదు చిమట బాలాజీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ అతిక్ ఎస్సీ సెల్ విభాగం బాపట్ల జిల్లా కార్యదర్శి ఎన్ నాంచారయ్య విసం నాగలక్ష్మి లియాకత్ భాష షేక్ అబ్దుల్ కుద్దూస్ ఉమారాణి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



చదువు నేర్పిన గురువులకు పాఠశాలకు రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అన్నారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మెట శివప్రసాద్, ఏనుగుల బాలాంజనేయులు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ గురువులైన రాధాకృష్ణ, వెంకటరెడ్డి, హనుమంతు రెడ్డి, చలమయ్య, నిసార్, సుధాకర్, లక్ష్మీదేవి, చంద్రకుమారి, శకుంతల లకు శిష్యులు పాదపూజ చేసి, పట్టుశాలువా, పూల మాలల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండాత్మకూరు శివ కుమార్ శర్మ, సుబ్రహ్మణ్యం, రవికుమార్, ఫజులు, నాగభూషణం, మాకం జయశ్రీ,, సుజాత, ఉమామహేశ్వరి, అంబికేశ్వరి, అమృతవల్లి, నూరుల్లా, శ్రీనివాసులు, రహంతుల్లా, మోహన్, పెంచలయ్య తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అరవింద్ వారని పరిశీలించిన జిల్లా కలెక్టర్



:బాపట్ల జిల్లా కొల్లూరులో అరవింద వారధి, సమీపంలో కృష్ణానది కట్టకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం 15-09-2025న జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు, ప్రతి మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయాలు, రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అర్జీదారులు ఆన్ లైన్ ద్వారా వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే వారి అర్జీల నమోదు, అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామలక్ష్మి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు



## గుంటూరు.. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**కార్యక్రమంలో పాల్గొన్న బంజారా సేవా జాతీయ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. ఏ ఐ బి ఎస్‌జాతీయ నాయకులు టీసి రాథోడ్, రాష్ట్రఅధ్యక్షుడు ఎస్ వెంకట రమణ నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు రాంబాబు నాయక్,ధారు నాయక్ , రాష్ట్ర సంఘాన్ని బలోపేతం చేసేందుకు నేడు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు...బంజారా సేవా జాతీయ నాయకుడు డిటి నాయక్ కామెంట్స్**




: దేశ వ్యాప్తంగా బంజారాలు, సుగాళిలు,లంబాడీలు, జాతికి అఖిల భారత బంజారా సంఘం తో న్ ఒక సేవ సమితి ఉంది.. జాతి ఉన్నతి కోసం మా సంస్థ పనిచేస్తుంది.. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.. ఈ జాతికి ఏపీలో జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం దృష్టికి తెలుకుపోవడానికి మేము కృషి చేస్తున్నాం... రాబోయే ఎన్నికల్లో సుగళిలు బాగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.. చదువులో మహిళలు, యువత పూర్తిగా వెనుకబడిపోయారు..ఇప్పట్టికే అన్ని ప్రభుత్వాలు సుగాలిలకు అన్యాయం చేస్తూనే ఉన్నాయి, ఉద్యోగపరంగా, రాజకీయ పరంగా అన్యాయం జరుగుతుంది... ధారు నాయక్ పార్టీ పుట్టినప్పటి నుంచి టీడీపీ లోనే ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదు...టీడీపీ పార్టీ లో ధారు నాయక్ చాలా కష్టపడి పనిచేస్తున్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బీపీ షుగర్ వ్యాధులకు రెగ్యులర్ మెడికల్ క్యాంపు



ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ జి.వి.ఆర్ ఫౌండేషన్ వారి సహాయ సహకారంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె వారి నిర్వహణలో ఆదివారం రేపల్లె సంజీవని హాస్పిటల్ లు లో రెగ్యులర్ మెడికల్ క్యాంపు జరిగినది ఈ క్యాంపులో ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్ గారైన డాక్టర్ సాయి దుర్గ, స్త్రీల వ్యాధి నిపుణులు డాక్టర్ అనూష, పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ వసంత వీర రాఘవయ్య పాల్గొన్నారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధులను సకాలంలో చికిత్స తీసుకుని సరైన పరీక్షలు చేపించుకుని డాక్టర్ గారి చేత మందులు వాడవలనని ,ప్రజల ఆరోగ్యాన్ని ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ,ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ క్యాంపు జరుగుతుందని తెలియజేశారు. ఈ క్యాంప్ లో 125 మంది పరీక్ష చేయించుకుని మందులు తీసుకున్నారు అని డాక్టర్ వసంత వీర రాఘవ తెలియజేశారు ఈ క్యాంప్ లో రెడ్ క్రాస్ కమిటీ మెంబర్లు కరిముల్లా ,ధూళిపాళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ గురువుకు సన్మానం



మండల కేంద్రంలో ని టీటీడీ కల్యాణ మంటపం నందు ఆదివారం ఉదయం వివేకానంద యోగా గ్రూప్ ఆధ్వర్యంలో వివేకానంద యోగ శిక్షకులు, గురూజీ శ్రీ వై ఆంజనేయులు కి సన్మానించారు. యోగ విశ్వ వ్యాప్తం అయినా సందర్భంగా గురూజీ ని సన్మాని%శీ%చడం ఎంతో సంతోషంగా ఉందని శిష్యులు పేర్కొన్నారు.అలాంటి పండుగ వాతావరణం నెలకొనింది, ఈ సందర్భంగా సాం స్కృతిక నాట్యములు,పాటలు మ్యూజికల్ చైర్ లాంటి పోటీలు యోగ నేర్చుకునే వారందరికీ నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో వివేకానంద నంద యోగ గ్రూప్ ప్రెసిడెంట్ శ్రీ రాజశేఖర్ రెడ్డి , పౌండర్ నాగభూషణం యోగ సాధకులు హనుమంతు రెడ్డి, జయలక్ష్మి, మారుతీ ప్రసాద్, దివాకర్, సత్యసాయి సంస్థ నరసింహులు చెన్నకేశవులు పాల్గొన్నారు.

## మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమైక్య గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది శ్రీనివాసరావు





:సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య గుంటూరు జిల్లా అధ్యక్షునిగా పల్లెకోన లాయర్ శ్రీనివాస్ నియామకం విజయవాడలో జరిగిన సమావేశంలో లాయర్ శ్రీనివాస్ ను ఉమ్మడి గుంటూరు జిల్లాకు జిల్లా అధ్యక్షునిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. అర్జున రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ ముత్యాలు- ఈ మేరకు లాయర్ శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణా రావు, మంత్రి కొల్లు రవీంద్ర- మోపిదేవి వెంకటరమణారావుకు, కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపిన లాయర్ శ్రీనివాస్.

## చంద్రఘడ్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు




చంద్రఘడ్ గ్రామంలో సిపిఐ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సిపిఐ నాయకులతో కలిసి మండల కార్యదర్శి అబ్రహం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం అబ్రహం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శ్రీహరి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆ స్ఫూర్తితో నేటి వరకు ప్రజల సమస్యలపై ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై అవగాహన కొనసాగిస్తుందని అన్నారు. పోరాటాల ఫలితంగా సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైందని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలు 17 ను అధికారికంగా నిర్వహించలేకపోతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శెట్టి, ఎర్రన్న, రాములు, శ్రీనివాస్ రెడ్డి తోపాటు గ్రామ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశంలో నాయకులు




:మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా లబ్ధిదారులను కోరారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే చాలా చోట్ల ప్రారంభం అయ్యాయని, చాలా మంది లబ్ధిదారులకు తొలి విడతలో లక్ష రూపాయలు సైతం అకౌంట్లలో జమ అయ్యాయని తెలిపారు. వారందరూ త్వరితగతిన మిగిలిన పనులు పూర్తిచేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కొన్ని చోట్ల ప్రారంభం కాకపోతే, వెంటనే ప్రారంభించి పూర్తి చేసేలా కమిటీ సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయితేనే మిగతా లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే అవకాశం ఉందని, వీలైనంత త్వరగా లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి మండలంలోని మీర్జాగూడ గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



శంకర్పల్లి న్యూస్ :శంకర్ పల్లి మండల పరిధిలోని మిర్జగూడ గ్రామం లో నూతన నూతన కురుమ సంఘం అధ్యక్షులను బండమిది వెంకటయ్య ఉపాధ్యక్షుడు మోతుకుపల్లి అశోక్, బర్నీ రాజు మాజీ ఎం పి పి కురుమ వెంకటేష్ ఆధ్వర్యం లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులు గా కంది లక్ష్మణ్ , ఎండికోల శ్రీశైలం కురుమ టెట్, సెక్రటరీగా రాచురి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ గా కోటె వంశీ, ఒగ్గు వినయ్ , సాయి, కోశాధికారి ఒగ్గు శ్రీకాంత్ ఎన్నికయ్యారు. వెంకటయ్య వారితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కురుమ సంఘ అభివృద్ధి కోసం కృషి చేయాలి, కురుమల ఐక్యత కోసం పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఒగ్గు మల్లేష్ , గ్రామ ప్రజలు , పెద్దలు , యువకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు




ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి లో సిఐటియు మండల సమీక్ష సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని హాజరైన లోతా రామారావు మాట్లాడుతూ. స్కీం వర్కర్ లు అయిన అంగన్వాడి,ఆశ,మిడ్ డే మీల్స్ వర్కర్ల కనీస వేతనం అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,భవన నిర్మాణం,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్,రవాణా రంగ కార్మికులు,ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర రంగాల కార్మికుల అనేక సమస్యలతో అనేక సమస్యలతో సతమతమవుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల పక్షాన నిలబడాల్సిన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బడా కార్పొరేటర్ల కు దాసోహం అయ్యిందని విమర్శించారు.కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే ఐక్య ఉద్యమాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశ,మిడ్డే మీల్స్,ప్రజాసంఘాల నాయకులు కె వెంకటలక్ష్మి,టి శ్రీను, సత్యవతి,వరలక్ష్మి,రత్న కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన పాటి ఆరిఫ్ గౌడ్ తండ్రి పాటి మొగిలి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం అదే గ్రామానికి చెందిన గనబోయిన ఎల్లయ్య ఇటీవల పాముకాటు గురై మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తదనతరం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్ గౌడ్ తల్లి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు రేణుకుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, జయగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, మండల, గ్రామ స్థాయి నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పేసరు శ్రీనివాస్ రెడ్డి, వట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రమేష్, గొర్రె కిరణ్, కేతపాక భగత్, రామంచ ఐలయ్య, అశోక్, సౌరం చరణ్, క్రాంతి, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## గంజాయి అమ్మకం రవాణా చట్టరీత్యా నేరం లొదొడ్డి పంచాయితీ ప్రజలతో అవగాహన సదస్సు:ఎస్ఐ చినబాబు




అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీసు స్టేషన్ పరిధిలోని లొదొడ్డి గ్రామ ప్రజలు, యువతతో ఆదివారం ఎస్ఐ చినబాబు జనమైత్రి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చినబాబు మాట్లాడుతూ ఈకేవైసి,ఓటిపి మోసాలు,క్యూ ఆర్ కోడ్స్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ ఫోన్లలలో తెలియని లింక్స్ పై క్లిక్ చేయవద్దని పేర్కొన్నారు క్రిమినల్ చట్టాలు,నూతన వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ గేమ్స్ జోలికి పోవద్దని తెలియజేశారు. గంజాయి అమ్మకం, రవాణా చట్టరీత్యా నేరమని తెలిపారు గంజాయి కేసుల్లో ఇరుక్కుంటే జరిగే పరిణామాలను, శిక్షలను వివరించారు అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలను వివరించారు అటవీ ప్రాంతంలో విద్యుత్ ద్వారా వన్యప్రాణులను వేటాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళాలను నమ్మవద్దని సూచించారు.యువత చదువు ఉద్యోగం క్రీడలు సమాజ సేవ ద్వారానే తమ భవిష్యత్ నిర్మించుకోవాలన్నారు అనంతరం వాలీబాల్ కిట్లు యువకులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపుదలతోనే సమాజాభివృద్ధి ఆచార్య మల్లికార్జున రెడ్డి.




సుబేదారి జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఐదవ వార్షిక సదస్సు సుబేదారిలోని యూనివర్సిటీ న్యాయ కళాశాలలో కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించబడింది.ప్రారంభ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూనిట్ కోఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ద్వారా మూఢనమ్మకాలు తగ్గించి సమాజాన్ని ప్రగతి పదంలో నడపవచ్చని అన్నారు. సహజ వనరుల శాస్త్రీయ వినియోగంతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.ఏ ప్రాంతంలోనైనా నీటి కొరతను అధిగమించేందుకు వర్షపునీటి సమరక్షణ ఇంకుడు గుంతల ఏర్పాటు,చెక్ డాంల నిర్మాణం అవసరమని చెరువుల మధ్య అనుసంధాన వ్యవస్థను ఏర్పరిచి భూగర్భ జలాల స్థాయిని పెంచి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడవచ్చని అన్నారు. ప్లీనరీ సెషన్ లో కీలక ఉపన్యాసం చేసిన అర్థశాస్త్ర ఆచార్యులు ఆచార్య అందె సత్యం మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం ద్వారా ప్రపంచంలోని అనేక దేశాల జిడిపి ఉత్పాదికత ఘననియగా పెరిగింది ఇది పూర్తిగా శాస్త్రీయ ఆవిష్కరణ ఫలితమని వివరించారు. వక్తులు మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, ఆచార్య కృష్ణానంద్, ఆచార్య లక్ష్మారెడ్డిలు సందేశాలు ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి బిక్షపతి గత సంవత్సర కాల కార్యకలాపాల నివేదికను, పరికిపండ్ల వేణు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలోని 14 మండలాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు వివిధ మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు వారి మండలాల కార్యక్రమాల నివేదికలను ప్రవేశపెట్టారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నివేదికలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సదస్సులో ఈ క్రింది తీర్మానాలు చేశారు. మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని చేయాలి, యునెస్కో గుర్తించిన వారసత్వ సంపద అయినటువంటి రామప్ప దేవాలయం ముందు ముందు రోజుల్లో కూలిపోయే అవకాశముంటుంది మరియు పర్యావరణం దెబ్బతిని అక్కడ అడవి జీవరాసులు, వన సంపద ధ్వంసం అయ్యే అవకాశం ఉంది కావున పీవీ నరసింహారావు ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను వెంటనే నిలిపివేయాలి. ధర్మసాగర్ ఇనుపరాతిగట్టు అటవీ ప్రాంతాన్ని రిజర్వ్ ప్రాజెక్టుగా ప్రకటించాలి. రాంపూర్ డంప్ యార్డ్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కూన మొగిలి, మైస ఎర్రన్న, బౌరిశెట్టి వెంకటేశ్వర్లు లు ఆలపించిన చైతన్య గీతాలు ఆహుతులను ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శ్రీనాథ్, ఆచార్య ఆంజనేయులు, డాక్టర్ రాములు,ఉమామహేశ్వరరావు, శ్రవణ్ కుమార్, ధర్మ ప్రకాష్, ప్రభాకరాచారి, శ్రీనివాస్, అశోక్, సుమలత, వందన,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రుని పరామర్శించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



గాంధారి:గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ శంషుద్దీన్ కు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలై చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. స్థానికులచే సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రుని పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగాక్షతగాత్రుడు శంషుద్దీన్ తో మాట్లాడి అండగా నేనున్నానని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం అక్కడి డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు శ్రీనివాస్ నాయక్ మరియు సదాశివనగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

### ఉచిత బస్సుపై మంత్రి మరోసారి సెటర్లు..

## సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా ఏపీ!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, అభివృద్ధిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను వారసత్వంగా స్వీకరించి దేశానికి విద్యుగురువుగా మార్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రజల మనోభావాలకు అనుగుణంగా డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో అద్భుతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల విధ్వంసకరమైన పాలన నుంచి రాష్ట్రాన్ని బయటకు తీయడమే కాకుండా, అభివృద్ధి- సంక్షేమాన్ని సమానాంతరంగా అమలు చేస్తున్నామని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు..ఇలాగే, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉన్న ఉచిత బస్సు సౌకర్యం వల్లే ఉదయం "మెరుపు కలలు" సినిమా వైజాగ్‌లో, మధ్యాహ్నం అనకాపల్లిలో "మేఘ సందేశం", సాయంత్రం రాజమండ్రిలో "కార్తీక దీపం" సీరియల్ చూసి తిరిగి ఇంటికి చేరుకునే అవకాశం కలుగుతోందని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. దివాళా స్థాయి నుంచి అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశానికి రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఇకపై భౌగోళికంగా, రాజకీయంగా, సంస్థాగతంగా రాష్ట్రంలో బీజేపీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ం

## రాహుల్ గాంధీకి షాక్ ఇచ్చిన తేజస్వీ యాదవ్..



**హైదరాబాద్, :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్, ఆర్జేడీల "మహాఘటబంధన్" కూటమిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సీట్ల పంపకాల్లో ప్రతిష్టంభన నెలకొంది. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వీ యాదవ్, రాబోయే ఎన్నికల్లో 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. ముజఫర్‌పూర్ లోని కాంతిలో జరిగిన కార్యకర్తల ర్యాలీలో ఈ ప్రకటన చేశారు. ఇటీవల, రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ కలిసి బీహార్ వ్యాప్తంగా "ఓటర్ అధికార్ ర్యాలీ" నిర్వహించారు. రెండు పార్టీలు కూడా కలిసి సీట్ల పంచుకుంటాయని అంతా భావించారు. అయితే, సీట్ల పంపకాల్లో రెండు పార్టీల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. "మేము తిరిగి అధికారంలోకి వస్తాము. బీహార్‌లో 243 సీట్లలో పోటీ చేస్తాం" అని తేజస్వీ అన్నారు. ఇటీవల, బీహార్ సీఎం అభ్యర్థి ఎవరని ప్రశ్నించిన నేపథ్యంలో, రాహుల్ గాంధీ ప్రత్యక్షంగా సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. తాజా, కాంగ్రెస్‌తో ఒత్తిడి పెంచే ప్లాన్‌లో భాగంగా తేజస్వీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో, కాంగ్రెస్, వామపక్షాలు, ఆర్జేడీ సీట్ల పంపకాలపై చర్చల్లో నిమగ్నమై ఉన్నాయి. కాంగ్రెస్ ఎక్కువ సీట్లను కోరుతోంది. దీనిపై ఆర్జేడీ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

## 15 రోజుల పాటు ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు..

### రోజుకొక బహుమతి



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు వేడుకలకు ఢిల్లీ ప్రభుత్వం భారీ ఎత్తున సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ పుట్టినరోజు నుండి రాజధానిలో 15 రోజుల పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగనున్నాయి. త్యాగరాజ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా 15 కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, మౌలిక సదుపాయాల తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇతర మంత్రులు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవాలు ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన సన్నాహాలను సమీక్షించారు. వేడుకలలో ఢిల్లీ పౌరులకు ప్రతిరోజు కొత్త బహుమతిని అందించనున్నామని ప్రకటించారు. ఇవి ఢిల్లీ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని, వికసిత్ ఢిల్లీ దార్శనికతను నెరవేర్చేలో సహాయపడతాయని సీఎం రేఖా గుప్తా పేర్కొన్నారు. వీటిలో 101 ఆరోగ్య నిలయాలు, 150 దయాలసిస్ కేంద్రాలు, కొత్త హాస్పిటల్ బ్లాక్‌లు, ఆయుష్ మార్పిడి, అవగాహన పోర్టల్ ప్రారంభం మొదలైనవి ఉండనున్నాయి. అలాగే ఢిల్లీ కంటోన్మెంట్‌లోని రాజ్‌పుతానా రైఫిల్స్ జేస్ సమీపంలో ఫుట్ ఓవర్‌బ్రిడ్జికి పునాది వేయడం, ఆటోమేటెడ్ మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థలు శ్రీకారం, గ్రీన్ ఎనర్జీ,పరిశుభ్రత విస్తరణ ప్రణాళికలు, సంఘ్ నక్షత్రంలో బయోగ్యాస్ ప్లాంట్, ఘోఘా డైరీలో బయోగ్యాస్ ప్లాంట్, యమునా యాక్షన్ ప్లాన్ అప్‌గ్రేడ్, మురుగునీటి నిర్వహణ ప్రాజెక్టులు మొదలైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. నరేలాలో కొత్త అగ్నిమాపక కేంద్రం, మండోలి జైలు సమీపంలో రూ. 65 కోట్ల గ్రిడ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, విద్య, రవాణా, పునరుత్పాదక ఇంధనం వరకు మొత్తం 75 ప్రాజెక్టులు, పథకాలను 15 రోజుల పాటు జరిగే ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలలో భాగంగా ప్రారంభించనున్నారు.

## పార్టీ ఫిరాయింపులు.. దానం విషయంలో కీలక ట్విస్ట్!



హైదరాబాద్: తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, పలువురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దీంతో, వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పారు. మరోవైపు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాత్రం బీఆర్ఎస్ నుంచి గెలిచినా కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకుని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దానం నాగేందర్ పేరు ప్రముఖంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ గుర్తు మీద లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానంపై వేటు పడటం ఖాయమన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఆయన స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడానికి ఇదే ప్రధాన కారణమన్న చర్చ జరుగుతోంది. దీంతో దానం నాగేందర్ అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఆ స్థానానికి రాజీనామా చేస్తారని పట్టుపడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ సెగ్మెంట్‌కు రాజీనామా చేసి.. ఇప్పటికే ఖాళీ అయిన జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తానని కోరుతున్నారనే చర్చ నడుస్తోంది. అయితే జూబ్లీహిల్స్ బరిలో ఎవరిని నిలిపితే బాగుంటుందని.. అభ్యర్థి ఎంపిక కోసం హైకమాండ్ సర్వేల మీద సర్వేలు చేయిస్తుందని సమాచారం. ఇక, ఏ సర్వేలో కూడా టికెట్ రేసులో ఉన్న నేతలు బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి కూడా లేదని రిపోర్ట్ వచ్చిందని తెలుస్తోంది.

# యూరియా కొరత పాలకుల సృష్టి!



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేద్యానికి యూరియా కీలకంగా మారింది. పైరు ఎదుగుదలకు యూరియా తప్పనిసరిగా వేయాలి. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్ సేద్యం చివరి దశకు వచ్చింది ప్రారంభంలోనే పొలంపై యూరియా చల్లాలి. రైతులు ప్రాథమిక పరపతి సంఘాలకు, ఎరువుల షాపులకు వెళ్తే యూరియా లేదనే మాట వస్తున్నది. దాంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యూరియా చల్లకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)వద్ద, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. పనులు మానుకుని వర్షానికి, ఎండలకు తట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిలబడ లేక వరుసలో చెప్పులుపెట్టి సేద తీరుతున్నారు. తెలంగాణ కోటి 32 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనాగా ఉంది. అందులో 62.46 లక్షల ఎకరాల్లో వరి సేద్యం చేస్తున్నారు. 48.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కంది 6.69 లక్షల, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల్లో రైతు సేద్యం ఉంది. ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర 9.8 లక్షల యూరియా కేటాయించింది. 2025 ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. కేంద్రం నుంచి ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60 లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. రెండు ప్రభుత్వాలు ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. యూరియా కొరత తీవ్రమైన తర్వాత మాత్రమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఎక్కువగా దొడ్డ యూరియాను రైతులు వినియోగిస్తారు. దొడ్డ యూరియాను ఎప్పుడూ అధికారులు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. నేడు పిఎసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) లకే కాకుండా ఇతర సంస్థలకు కూడా కేటాయిస్తున్నారు. జిల్లాలకు వచ్చే యూరియాలో 60% పిఎసి ఎస్‌లకు, 40% ఆయా కంపెనీల ఏజన్సీలు కలిగిన ప్రైవేట్ సంస్థలకూ కేటాయిస్తున్నారు. ఫలితంగా పిఎసిఎస్ లకు రావాల్సిన యూరియా తగ్గి రైతులకు సరిపోను యూరియా లభించటం లేదు. అగ్రి రైతు సేవా కేంద్రం, ఎన్‌డిసిఎం ఎస్ (డిస్ట్రిక్ కస్టమర్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ఫార్మర్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో యూరియా కొనుగోలుతోపాటు ఇతర పురుగు మందులను లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఇది రైతుకు అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రతి సారి కంటెయినర్ రాగానే ఒక్కో షాపు నుంచి 15 నుంచి 20 వేలు తీసుకుని వారికే అధికారులు కేటాయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. గత సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. 2024 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ సంవత్సరం 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. తగ్గింపు 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది 49,485 టన్నులు మాత్రమే. తాజా 53 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కేటాయించినట్లు కూటమి ప్రభుత్వ చెప్పటం దాని వంచనకు నిదర్శనం. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడ. 53 వేల కేటాయింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది. మిగతా యూరియా విషయం కేంద్రం ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా యూరియా కోత 10% ఉండగా, రాష్ట్రంలో 25%గా ఉంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్నది. సెప్టెంబర్ 9 నాటికి 22 జిల్లాల్లో యూరియా కొరత ఏర్పడింది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి కూడా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను కేంద్రంనుంచి తెచ్చుకోలేకపోవటం చంద్రబాబు కూటమి ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. దేశపాలకులు అధికారం చేపట్టి 78 సంవత్సరాలైనా వ్యవసాయ అవసరాలకు సరిపోను యూరియా ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. దేశంలో 32 యూనిట్లలో యూరియా ఉత్పత్తి జరుగుతున్నది. 2023- 24లో 283 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇది దేశ అవసరాలకు సరిపోక లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాము. 2021 - 22లో 6.52 మిలియన్ డాలర్ల విలువైన 10.16 మిలియన్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 2022- 23లో 10 మిలియన్ టన్నులు, 2023 -24లో 7 మిలియన్ టన్నుల యూరియా మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకుంది. ప్రధానంగా చైనా, సౌదీ అరేబియా, ఒమన్, ఈజిప్టు, ఉక్రెయిన్, ఖతార్ నుండి దిగుమతి జరుగుతున్నది. యూరియా సబ్సిడీని తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం యూరియాను 10% తగ్గుదలను సృష్టించింది. ఈ సంవత్సరం చైనా నుండి యూరియా దిగుమతి జరగలేదు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఆగస్టు 1,2025 నాటికి దేశంలో 37.19లక్షల టన్నుల యూరియా నిల్వఉంది. గత సంవత్సరం కన్నా 49.24 లక్షల టన్నులు తక్కువ. ఉత్పత్తి, నిల్వతగ్గటంతో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కేటాయింపుల్లో మోడీ ప్రభుత్వం తగ్గింపులు చేస్తున్నది. దాని ఫలితమే తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని రైతాంగం గ్రహించి, రైతులకు కావాల్సిన యూరియా తక్షణమే సప్లయ్ చేయాలని, కొత్త యూరియా యూనిట్లను నెలకొల్పి యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని, ప్రైవేట్ సంస్థలకు యూరియా కేటాయింపులు చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యమ బాటపట్టాలి.

# పాలకుల అవినీతే అసలు కారణం



నేపాల్‌లో గత మూడు రోజుల క్రితం జరిగిన ఘటనలు మొత్తం ప్రపంచాన్ని కలవరపరుస్తున్నాయి. శాంతియుత ప్రదర్శన హింసాయుతంగా మారడం, కాల్పులు జరగడం, మరోసటి రోజు అది ఖాట్మండులోని అతి ముఖ్యమైన భవనాలు, వ్యాపార, మీడియా సంస్థలు సైతం అగ్గికి ఆహుతి అవడం అందరినీ ఆశ్చర్యపరిచింది ఆందోళన కలిగించింది. నేపాల్‌లో చెలరేగిన హింస యువతరం, కోపానికి, అసంతృప్తి నుంచి పుట్టిందని అందరం భావిస్తున్నాం. అయితే ఇది పైకి కనిపించే అంశమే. యువతరం తాము ఆవేశాన్ని ఒక నిరసన ప్రదర్శన వ్యక్తం చేయాలనుకున్న మాట వాస్తవమే. కానీ కాల్పులు విద్యార్థులు, యువకుల మరణం, దాని పర్యవసానంగా చెలరేగిని హింస, ధ్వంసం, దౌర్జన్యం, లూటీలు, దాడులు యువతరం ఊహించ లేదు. అదే నిజమైతే అది ఎలా జరిగింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. నేపాల్‌లో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఈ రోజు జరిగిన దుస్సంఘటనకు కారణం. నేపాల్ పరిమిత వనరులున్న చిన్నదేశం. నేపాల్‌లో మూడు భాగాలున్నాయి. ఒకటి మంచు పర్వతాలతో ఉన్న హిమాలి ప్రాంతం. రెండోది పహడిశా పిలువబడే పర్వత ప్రాంతం. మూడోది భారత భూభాగంతో కలిసి ఉన్న మైదాన ప్రాంతం. దీన్ని మదేశి అని గానీ, తరాయి అని గానీ పిలుస్తారు. హిమాలి ప్రాంతంలో ఎక్కువగా బౌద్ధులు, కొన్ని ఆదివాసీ తెగలు, దళిత జాతులుంటాయి. ఈ ప్రాంతం విస్తీర్ణం కలిగి ఉన్నప్పటికీ, ఉపాధికి పనికి వచ్చే వనరులు తక్కువ. రెండోది పహడి ప్రాంతం ఇది నేపాల్‌లో మధ్య భాగం. దేశ రాజధాని ఖాట్మండు ఇక్కడే ఉంది. ఈ ప్రాంతం నేపాల్‌కు గుండె కాయ. ఈ దేశంలోని బ్రాహ్మణ, క్షత్రియ, ఇతర సంపన్న వర్గాలు ఈ ప్రాంతలలోనే వుంటాయి. మూడోదైన మదేశి ప్రాంతం భారతలో ఉన్న సామాజిక చరిత్రకు దర్శనమిస్తుంది. ఈ నేపాల్‌లో హిందూ మత సాంప్రదాయుత ప్రధాన పాత్ర వహిస్తాయి. ఆ తరువాత 10 శాతంగా బౌద్ధులు వస్తారు. అయితే భారతదేశంలో ఉన్న స్థితిగతులే ఇక్కడ ఉంటాయి. గత ముప్పై, నలభై ఏళ్ళలో చదవుకున్న వాళ్ళ సంఖ్య పెరిగింది. ఆధునికి సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకించి ఇంటర్నెట్, సోషల్ మిడియా ఉపయోగం బాగా పెరిగింది. కానీ ఉద్యోగాలు లేవు. ఉపాధి అవకాశాలు తక్కువ. నిరుద్యోగం మరెన్నడు లేనంతగా పెరిగిపోయింది. 2022 23 లెక్కల ప్రకారం 15 సంవత్సరాలు నుంచి 44 సంవత్సరాల వయస్సు వరకు నిరుద్యోగుల శాతం 34.2 అంటే ఎంత తీవ్రంగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో పేద కుటుంబాలలో నుంచి వచ్చిన వాళ్ల నిరుద్యోగాల శాతం ఎక్కువ. పేదలు 17.2 శాతం నిరుద్యోగులుగా ఉంటే, ధనికులు 8.5 శాతం మాత్రమే. పాఠశాల స్థాయిలో విద్యను పొందిన వాళ్ళలో 18.2 శాతం ఉంటే, గ్రాడ్యుయేట్స్‌గా ఉన్న వాళ్ళలో 6.3 శాతం మాత్రమే. ఖాట్మండు లోయ 7.6 శాతం నిరుద్యోగులుంటే , గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ఆ శాతం 20. దీని పర్యవసానంగా నేపాల్ నుంచి వలస వెళు తున్న వాళ్ళ సంఖ్య కూడా చాలా పెరిగింది. 1995-96లో 13.5 శాతం ఉంటే, అది 202223 వచ్చే సరికి దాదాపు మూడింతలు పెరిగి 37.1 శాతంగా మారింది. ఇది కూడా ఖట్మండు లోయలో 8.7 శాతం అంటే, గ్రామీణ ప్రాంతాల్లో 56 శాతం మగవాళ్ళ బయట దేశాలకు వలస వెళుతున్నారు. పేదరికంలో ఉన్న వాళ్లు దాదాపు 42 శాతంగా ఉన్నారు. వీటిన్నింటికి కారణాలలో ఒకటైన ఆర్థిక వ్యవస్థ బలమైనది కాదు. నేపాల్‌లో వ్యవసాయ యోగ్యమైన భూమి కేవలం 20 శాతం మాత్రమే. వ్యవసాయంతోపాటు వాళ్ళ ఆర్థిక వనరులు, జల విద్యుత్ ఉత్పాదన, వస్త్ర పరిశ్రమ, ఇతర చిన్నచిన్న వస్తు ఉత్పత్తులు. దానితోపాటు పర్యాటకం. అయితే జనాభా కూడా 2024 ప్రకారం దాదాపు 3 కోట్లు. ఇటీవల నేపాల్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత్వం వల్ల అంటే 1990 నుండి ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వాలు మారిపోయాయి. దీనితో కూడా ప్రభుత్వాలకు సరైన సమయం చిక్కలేదు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు చూపిన శ్రద్ధ కూడా తక్కువ. ఈ కారణాల వల్ల ప్రజల్లో ఒక అసంతృప్తి పెరిగింది. దీనికి తోడు ఇటీవల మరొక ధోరణి బయటకు వచ్చింది. చాలా ఉద్యమాలు ప్రత్యేకించి మావోయిస్టు సాయుధ పోరాటాల అనంతరం ప్రజాస్వామ్య రాజ్యాంగాని ఏర్పరచుకోవడానికి నేపాల్ ప్రజలు ప్రయత్నించారు. అది 2015, సెప్టెంబరు 20వ తేదిన ఆమోదించుకున్నారు. భారత రాజ్యాంగం స్ఫూర్తితో అనేక అంశాలను అందులో పొందుపర్చుకున్నారు. అయితే ప్రభుత్వాల వైఫల్యం వల్ల ఇటీవల ప్రజాస్వామ్య వ్యవస్థ విఫలమైందని, రాజు ప్రధాన అధిపతిగా ఉండే రాచరికమే మేలనే ఉద్యమం మొదలైంది. అంతేకాకుండా, నేపాల్‌ను సెక్యులర్ దేశంగా కాకుండ హిందూ దేశంగా ప్రకటించాలనే నినాదం ఊపందుకున్నది. ఈ ఉద్యమం వెనుక రాజు కుటుంబం, సైన్యంలోని ప్రధాన అధికారులందరూ ఉన్నారని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనం జెన్ జెడి ఉద్యమాన్ని పరిశీలించాలి. యువతరం గత కొంత కాలంగా ప్రభుత్వాధినేతలు, ప్రత్యేకించి రాజకీయ పార్టీల అధినేతల అవినీతి పెరిగిపోయిందని, వాళ్ళ విలాసవంతమైన జీవితాలు అనుభవిస్తుంటే, తాము నిరుద్యోగంతో దుర్భర జీవితాలను గడుపుతున్నామని భావన పెరిగింది. ఈ సందర్భంలోనే ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకున్నది. గత సంవత్సరం నేపాల్ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సోషల్ మీడియా ప్లాట్ ఫారంలన్నీ విధిగా దేశంలో రిజిష్టర్ చేసుకోవాలని, ఒక బాధ్యత కలిగిన అధికారిని నియమించాలని, ఏవైనా ఫిర్యాదులుంటే ఆ అధికారి పరిష్కరించే కర్తవ్యం ఉండాలని ప్రభుత్వం అన్ని కంపెనీలకు ఆగస్టు 28వ తేదిని ఒక నోటిసు పంపింది. అయితే చాలా సంస్థలు, కంపెనీలు ప్రభుత్వ నోటీసును పట్టించుకోలేదు. అందులో ప్రధానమైన వాట్సాప్, ఫెస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం కూడా ప్రభుత్వ నోటీసుకు స్పందించలేదు. వారం రోజుల గడువు ముగియడంతో దరఖాస్తు చేసుకోని సంస్థలన్నింటినీ ప్రభుత్వం నిషేధించింది. అయితే టిక్ టాక్, వైబర్, వింబజ్, విట్క్, పొపొ లైవ్ లాంటి సంస్థలు స్పందించి దరఖాస్తు చేసుకున్నందున వాటికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే సెప్టెంబర్ 4వ తేది నుంచి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వేదికలను నిషేధించారు. ఇది ఖాట్మండు ప్రజలను, ప్రత్యేకించి యువతరాన్ని తీవ్రంగా కలవర పరిచింది. ఆవేశపరిచింది. ఎందుకంటే, వ్యాపారం, వ్యవహారం, స్నేహం, ప్రేమ, చదువు అన్ని కూడా వాటి ద్వారానే నడుస్తున్నాయి. నేపాల్‌లో ఫేస్‌బుక్‌ను ఒక కోటి ముప్పై అయిదు లక్షల మంది వినియోగిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంను ముప్పైఆరు లక్షల మంది వాడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం మీద ఉన్న కోసం, రెండో వైపు సోషల్ మీడియా నిషేధంతో కట్టలు తెంచుకుంది. దీనికి 'హమి నేపాల్' అనే సంస్థ స్పందించి సెప్టెంబర్ 8న నిరసన ప్రదర్శన చేయాలని పిలుపు నిచ్చింది. నిషేధం కాకుండా మిగిలిన టిక్‌టాక్ లాంటి వేదికల ద్వారా సెప్టెంబర్ 8న ప్రదర్శనకు పిలుపునిచ్చారు. ప్రదర్శన శాంతియుతంగా చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకే పాఠశాలలు, కళాశాలల నుండి తమ స్కూల్ డ్రెస్‌లు వేసుకొని వచ్చారు. అయితే దీనిని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే శక్తులు ప్రత్యేకించి రాజును వెనక్కు తీసుకురావాలనే శక్తులు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ ఈ ప్రదర్శనకు మద్దతు పలికాయి. తమ నేతలను ఇందులో భాగస్వాములయ్యేటట్టు చేశారు. దీనితో శాంతియుతంగా జరగాల్సిన ప్రదర్శన దౌర్జన్యంగా మారడం, పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడం ఇరవైమంది విద్యార్థులు మరణించడం, విద్రోహశక్తులకు మరింత బలాన్ని ఇచ్చాయి. తెల్లవారి అంటే సెప్టెంబర్ 9వ తేదిన మరింత విధ్వంసం జరిగింది. చాలా స్పష్టమైన లక్ష్యాలతో భవనాలను తగులబెట్టారు. కంటెపుర్ అనే మీడియా హౌస్‌ను కూడా తగులుబెట్టారు. తదనంతరం పరిస్థితులు మనం చూశాం. అయితే నేపాల్‌లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మీద దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం వాటిని నిర్వహిస్తున్న పార్టీలు అవినీతికి పాల్పడుతున్నాయి. ప్రస్తుతం ఏర్పడబోయే తాత్కాలిక ప్రభుత్వ మళ్ళీ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి దోహదం చేస్తుందని ఆశిద్దాం. కానీ సైన్యం, రాజకుటుంబం, ఇతర మతతత్వశక్తులు నేపాల్‌ను భవిష్యత్‌లో కూడా అల్లకల్లోలం చేసే అవకాశముంది. నేపాల్‌లోని ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు వాటిని ఎదుర్కోవడానికి ఎటువంటి విధానాలు అవలంబిస్తారో వేచిచూడాలి.

# వెనెజువెలాపై యుద్ధ మేఘాలు



ప్రపంచ దేశాల బలహీనతలను ఆసరా చేసుకుని వాటిని పాదాక్రాంతం చేయడం, అక్కడ ఉన్న సహజ వనరులను కొల్లగొట్టడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుత అజెండాగా మారింది. గత కొన్నాళ్లుగా జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తే నియంతగా ట్రంప్ దురాక్రమణ చర్యలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. పనామా కాలువ, గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్ తమకు దాసోహం అయ్యేలా ట్రంప్ ఎత్తుగడలు ఫలింపచేసుకున్నారు. ఆయా దేశాల్లో ఉండే, రేర్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు), చమురు, గ్యాస్ నిక్షేపాలను కొల్లగొట్టే ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఇప్పుడు తాజాగా వెనెజువెలా దేశంపై దండెత్తడానికి సమర సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కరేబియన్ సముద్రంలో భారీఎత్తున యుద్ధనౌకలు, జలాంతర్గాములు, ఫైటర్‌జెట్‌లు మోహరించి ఉన్నాయి. యుద్ధ మేఘాలు కమ్ముకొస్తున్నాయని పసిగట్టిన వెజెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో కూడా యుద్ధాన్ని ఎదుర్కోడానికి సర్వసన్నాహాలు చేస్తున్నారు. భారీ సంఖ్యలో లక్షలాది మంది పౌరులను సైన్యంలో చేర్చుకుంటున్నారు. దాదాపు 80 లక్షల మంది పౌరులను యుద్ధానికి సిద్ధం చేసినట్టు ప్రకటించారు. దాదాపు 25 వేల మంది సైనికులను కొలంబియా సరిహద్దులకు, చమురు శుద్ధి కర్మాగారాల ప్రాంతాలకు, సముద్ర తీరానికి తరలించడమే కాకుండా దేశవ్యాప్తంగా డ్రోన్లు ఎగురవేయడంపై ఆంక్షలు విధించారు. దేశంలో అమెరికా వ్యతిరేక భావనలను ముందుకు తేవడంతోపాటు పరిసర దేశాల మద్దతు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాతో పోలిస్తే వెనెజువెలా సైన్యం చాలా చిన్నది. 1,23,000 మంది సైనికులు, 8 మంది రిజర్విస్టులు, 2,20,000 మంది పౌర సైన్యం ఉంది. గతంలో మిత్రదేశంగా ఉన్న సమయంలో వెనెజువెలాకు అమెరికా నాల్గవతరం ఎఫ్16 యుద్ధ విమానాలను సరఫరా చేసింది. సుఖోయ్ 30, 1980 నాటి ఎఫ్16, ఇరాన్ డ్రోన్లు ఉన్నాయి. మొత్తం 229 యుద్ధ విమానాలున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక ఆయుధ నిల్వలు కలిగిన అమెరికా వద్ద వివిధ రకాల 13,000 విమానాలు ఉన్నాయి. చైనా, రష్యాతో సంబంధాలున్నా అవి ఎంతవరకు వెనెజువెలాను ఆదుకుంటాయో చెప్పలేం. అయితే మదురో ప్రభుత్వాన్ని కూల్చడం తమ లక్ష్యం కాదని, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టడానికే భారీ సన్నాహాలు చేస్తున్నామని ట్రంప్ ప్రభుత్వం నమ్మించడానికి ప్రయత్నిస్తోంది. కానీ వెనెజువెలా నుంచి అమెరికాను మాదకద్రవ్యాలు ముంచెత్తుతున్నాయని ట్రంప్ చెబుతున్నారు. మాదకద్రవ్యాల ముఠాలతో వెనిజువేలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆయనను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ఇస్తామని ప్రకటించింది కూడా. కేవలం మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకోవడానికి యుద్ధ స్థాయిలో అమెరికా భారీ ఎత్తున యుద్ధనౌకలను, వేలాది మంది సేనలను రంగంలోకి దింపడం విస్మయం కలిగిస్తోంది. మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకుంటామన్న సాకుతో వెనెజువెలాలోని చమురు నిల్వలను కొల్లగొట్టడానికి ట్రంప్ పన్నిన పద్మవ్యూహమే ఇదంతా. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురు నిల్వలు ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఇది సౌదీలో చమురు నిల్వల కంటే అత్యధికం. ప్రపంచం మొత్తం మీద చమురు నిల్వల్లో 17 శాతానికి సమానం. కానీ ప్రపంచ చమురు వ్యాపారంలో వెనెజువెలా వాటా కేవలం 0.8% మాత్రమే. అగ్రరాజ్యం అమెరికాతోపాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అయితే అమెరికా ఎన్ని ఆంక్షలు పెట్టినా, చైనా భయపడకుండా వెనెజువెలాలో 212 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం ఉత్పత్తి చేసే చమురులో 90 శాతం బీజింగ్ కొనుగోలు చేస్తోంది. అంతేకాదు చమురు క్షేత్రాల అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరం మరో బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకుంది. 2007 నుంచి చమురుపై రుణ ఒప్పందాలు చేసుకుని 50 బిలియన్ డాలర్లు అందించింది. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా వెనెజువెలా చమురు నిల్వలు మొత్తం కాజేయాలన్న తీరని ఆకాంక్ష వెలిబుచ్చారు. గతంలో కూడా మదురో ప్రభుత్వాన్ని కూల్చడానికి ట్రంప్ ప్రయత్నించారు. అయితే అప్పటి అమెరికా ప్రభుత్వంలోని అనేక మంత్రులు ట్రంప్ ఆలోచనలను వ్యతిరేకించారు. 1835లోనే స్వాతంత్ర్యం పొందిన వెనెజువేలా అమెరికా ఇంధన అవసరాలను మొదట్లో తీర్చ గలిగింది. 2006 నాటికే అమెరికాకు రోజుకు దాదాపు 1.4 మిలియన్ బారెల్స్ చమురు పంపేది. హ్యూగో చావెజ్ నేతృత్వంలో 1999లో సోషలిస్టు ప్రభుత్వం వెనెజువెలాలో అధికారంలోకి వచ్చిన తరువాత అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. చావెజ్ అనంతరం అధ్యక్షుడైన నికొలస్ మదురోను అధికారం నుంచి తప్పించి తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నిలబెట్టాలని ట్రంప్ పభుత్వం పన్నాగాలు పన్నుతోంది. శాంతి చర్చలకు మదురో సిద్ధమంటున్నా అమెరికా ముందుకు రావడం లేదు. దీన్ని బట్టి వెనెజువెలాను స్వాధీనం చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం వేచి ఉంటోంది. కరేబియన్ సముద్ర జలాల ద్వారా మాదకద్రవ్యాలు రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ పడవలపై అమెరికా మిలిటరీ దాడులు చేస్తోంది. వాస్తవానికి అమెరికాలోనే 200 నుంచి 750 బిలియన్ డాలర్ల విలువైన మాదక ద్రవ్యాల విక్రమాలు జరుగుతున్నాయన్నది ఒక అంచనా. మరి అలాంటప్పుడు వెనెజువెలానే దోషిగా చిత్రిస్తూ అమెరికా కాలుదువ్వుతుండడం ఎంతవరకు సమంజసం?

# డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..



లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

### మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా



తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

### జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

## health

### డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు

డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా



కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టీరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టీరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

# 'విటమిన్ సి ' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (పొగతాగేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

### ఇలా మేలు చేస్తుంది

సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని




పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఈ షాట్ తాగితే చాలు..
# గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



### కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోటేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్కుమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటీవ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్క్యూమీన్ నొప్పుల



సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి

# పచ్చి బొప్పాయితో
## ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

### జీర్ణ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే ఎంజైమ్ ఉంటుంది. దీని పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిని చాలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చక్కని రెమిడీ.

### బరువు నిర్వహణ..

మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.



### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటిస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

### చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటీవ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



# మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు దయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు దయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది. తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో




లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499